# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 67 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 04-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




అమరావతి చంద్రబాబుకు బంగారు బాతు



తిరుమలలో పెరిగిన రద్దీ.. ఏటీజీహెచ్ వరకు క్యూలైన్లు

## స్వదేశానికి రప్పించేందుకు వేగంగా చర్యలు



- ★మస్కట్ లో మహిళ వేదనకు స్పందించిన పవన్ కల్యాణ్
- ★మస్కట్‌లో వేధింపులకు గురవుతున్న అన్నమయ్య జిల్లా మహిళ
- ★రక్షించాలంటూ పవన్ కళ్యాణ్‌కు వీడియో ద్వారా విజ్ఞప్తి
- ★వెంటనే స్పందించి అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలు
- ★భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు

కుటుంబ పోషణ కోసం మస్కట్ వెళ్లిన ఓ తెలుగు మహిళ అక్కడ తీవ్ర వేధింపులకుగురవుతూ, - మిగతా 2 లో

## ఏపీలో విద్యుత్ వినియోగదారులకు గుడ్ న్యూస్



- ❖వేసవిలో విద్యుత్ కోతలు ఉండొద్దన్న మంత్రి గొట్టిపాటి
- ❖అధికారిక, అనధికారిక కోతలకు ఆస్కారం ఇవ్వొద్దని వెల్లడి
- ❖పెరిగిన డిమాండ్ నేపథ్యంలో విద్యుత్ సంస్థల సీఎండీలతో మంత్రి సమీక్ష

సమస్యలు తలెత్తితే వెంటనే పునరుద్ధరించాలని సూచన విద్యుత్ వినియోగదారులకు ఏపీ సర్కార్ - మిగతా 2 లో

# ప్రమోషన్ల అంశంపై కీలక నిర్ణయం

- ▸▸ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి సర్కార్ బంపర్ న్యూస్
- ▸▸ఏపీలోని కూటమి సర్కార్ ప్రభుత్వ ఉద్యోగులకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది.
- ▸▸ఉద్యోగుల ప్రమోషన్ల అంశంపై కీలక నిర్ణయం తీసుకుంది.
- ▸▸త్వరగా ప్రమోషన్ల ప్రక్రియను కొలిక్కి తేవాలని అధికారులను ఆదేశించింది.




▸▸పూర్తి వివరాల్లోకి వెళ్తే..

▸▸ఎన్టీఆర్, పవన్, విజయ్ సహా రాజకీయ పార్టీలు పెట్టిన హీరోలు వీళ్లే..

ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి సర్కార్ బంపర్ న్యూస్.. ప్రమోషన్ల అంశంపై కీలక నిర్ణయం ప్రభుత్వ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి ప్రమోషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించింది. మే 4, సోమవారం

## భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో నవశకం

విజయవంతంగా నింగిలోకి 'మిషన్ దృష్టి'



- ❖బెంగళూరు స్టార్టప్ గెలాక్సీఐ స్పేస్ 'మిషన్ దృష్టి' శాటిలైట్ విజయవంతం
- ❖స్పేస్ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా నింగిలోకి ప్రయోగం
- ❖దేశంలోనే ప్రైవేటుగా నిర్మించిన అతిపెద్ద శాటిలైట్‌గా రికార్డు
- ❖ఇది భారత యువత ఆవిష్కరణల పట్ల ఉన్న అభిరుచికి నిదర్శనమన్న ప్రధాని మోదీ
- ❖ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ టెక్నాలజీ కలిగిన శాటిలైట్‌గా గుర్తింపు

భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. బెంగళూరు కేంద్రంగా - మిగతా 2 లో

# సీట్లు, మ్యాజిక్ ఫిగర్ లెక్కలు ఇవే!

- ▸▸మరికొన్ని గంటల్లో 5 రాష్ట్రాల ఎన్నికల కౌంటింగ్, ఫలితాలు
- ▸▸140 సీట్లు. మ్యాజిక్ ఫిగర్ 71. (పినరయి విజయన్)
- ▸▸ఐతే.. కౌంటింగ్ మొదలైన 2, 3 గంటల్లోనే ఆధిక్యాలను బట్టీ..
- ▸▸ సో.. మనకు థ్రిల్ మొత్తం మధ్యాహ్నం లోపే ఉంటుంది
- ▸▸మరికొన్ని గంటల్లో 5 రాష్ట్రాల ఎన్నికల కౌంటింగ్, ఫలితాలు మరికొన్ని గంటల్లో దేశ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయి




మరికొన్ని గంటల్లో 5 రాష్ట్రాల ఎన్నికల కౌంటింగ్, ఫలితాలు మరికొన్ని గంటల్లో దేశ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయి. మే 4 సోమవారం ఉదయం 8 గంటల నుంచి అసోం, కేరళ, తమిళనాడు,

## తమిళనాడులో ఫలితాలకు ముందే టెన్షన్

రిసార్ట్ రాజకీయాలకు విజయ్ పార్టీ సిద్ధం




- ⭘తమిళనాడులో హంగ్ అసెంబ్లీ ఏర్పడుతుందన్న అంచనాలు
- ⭘ఫలితాలకు ముందే రిసార్ట్ రాజకీయాలకు సిద్ధమైన విజయ్ పార్టీ
- ⭘గెలిచిన ఎమ్మెల్యేలను మహాబలిపురం రిసార్టుకు తరలించేందుకు ఏర్పాట్లు
- ⭘ఎమ్మెల్యేలు చేజారకుండా నటుడు విజయ్ ముందస్తు వ్యూహాలు
- ⭘కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత పెంచాలని ఈసీని కోరిన టీవీకే

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడటానికి ఒక రోజు ముందుగానే రాష్ట్ర రాజకీయాలు - మిగతా 2 లో

## ఇజ్రాయెల్‌ను బెంబేలెత్తిస్తున్న హిజ్బుల్లా డ్రోన్లు

- ➤ఇజ్రాయెల్‌పై హిజ్బుల్లా ఫైబర్ ఆప్టిక్ డ్రోన్ల వినియోగం
- ➤ఎలక్ట్రానిక్ జామింగ్‌కు చిక్కని కొత్త తరహా ఆయుధాలు
- ➤డ్రోన్ దాడిలో ఇజ్రాయెల్ సైనికుడి మృతి, పలువురికి గాయాలు
- ➤ఈ డ్రోన్లను ఎదుర్కోవడానికి వలలు ఏర్పాటు చేస్తున్న ఇజ్రాయెల్
- ➤చౌకైన ఈ డ్రోన్లను 'అదృశ్య కిల్లర్లు'గా అభివర్ణన



ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న ఘర్షణలో హిజ్బుల్లా సరికొత్త, ప్రమాదకరమైన ఆయుధాన్ని ప్రయోగిస్తోంది. ఎలక్ట్రానిక్ జామింగ్‌కు ఏమాత్రం చిక్కని ఫైబర్ ఆప్టిక్ గైడెడ్ క్వాడ్‌కాప్టర్ డ్రోన్లతో దాడులకు పాల్పడుతూ ఇజ్రాయెల్ సైన్యాన్ని (ఐడీఎఫ్) ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇటీవల జరిపిన ఇటువంటి దాడిలోనే 19 ఏళ్ల ఐడీఎఫ్ సార్జెంట్ ఇడాన్ ఫూక్స్ మరణించగా, మరికొందరు సైనికులు గాయపడ్డారు. ఈ దాడికి సంబంధించిన వీడియోను హిజ్బుల్లానే- మిగతా 2 లో

# తెలంగాణ కేబినెట్‌లో భారీ మార్పులు..?

- ▸▸వీరికే మంత్రులుగా అవకాశం..!
- ▸▸తెలంగాణలో క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణకు ముహూర్తం ఫిక్స్ అయ్యిందా..!
- ▸▸మే నెలలో మంత్రివర్గాన్ని విస్తరించాలని సీఎం డిసైడ్ అయ్యారా..!
- ▸▸ఇప్పటికే అధిష్టానానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనలు పంపించి ఓకే చేయించుకున్నారా..!
- ▸▸ఇదే సమయంలో రెవెన్యూ శాఖ కావాలని అధిష్టానానికి ముగ్గురు సీనియర్ల లేఖలు సైతం రాశారా..!
- ▸▸ఈసారి పలువురు మంత్రులను తప్పించి.. కొత్త వారికి అవకాశం ఇస్తారనే చర్చ సైతం జరుగుతోందా..!




తెలంగాణ కేబినెట్‌లో భారీ మార్పులు..? వీరికే మంత్రులుగా అవకాశం..! తెలంగాణ క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. మే నెలలో మంత్రివర్గంలో మార్పులు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం కేబినెట్‌లో ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులను భర్తీ చేస్తునే మంత్రి వర్గాన్ని భర్తీ చేస్తూనే ప్రస్తుతం మంత్రివర్గంలో శాఖల మార్పుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. శాఖల మార్పుపై ఇప్పటికే అధిష్టానానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం. రెవెన్యూ శాఖ కావాలని అధిష్టానానికి ముగ్గురు సీనియర్ మంత్రులు లేఖలు రాశారు. శాఖల మార్పుతోపాటు మంత్రివర్గంలో కొత్త వాళ్లకు అవకాశంతో పాటు పాత వారిని తొలగిస్తారన్న ప్రచారంతో టెన్షన్ నెలకొంది. అయితే ఈసారి మంత్రి పదవి రేసులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ముందు వరుసలో ఉన్నారని ప్రచారం సాగుతోంది. అలాగే ఎమ్మెల్సీ విజయశాంతి పేరును కూడా హైకమాండ్ సీరియస్‌గా పరిశీలిస్తున్నట్టు ఢిల్లీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం కేబినెట్‌లో రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ పదవుల కోసం అరడజన్ కు మందికి పైగా నేతలు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి లాంటి నేతలు మంత్రి పదవి కోసం హైకమాండ్‌పై ఒత్తిడి కూడా పెంచుతున్నారు. గతంలో పార్టీ హైకమాండ్ మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిందని.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నారు. మే నెలలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందనే ప్రచారం నేపథ్యంలోనే మంత్రి రాజ్ గోపాల్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. కాంగ్రెస్ అధిష్టానం

## సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు


రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ




- ❄ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని కేటీఆర్ ఆరోపణ
- ❄సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఘాటైన బహిరంగ లేఖ
- ❄జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- ❄10 వేల కోట్ల బకాయిలు చెల్లించకుండా పథకానికి ఎసరు పెడుతున్నారని విమర్శ

విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరిక తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై - మిగతా 2 లో

## కవిత పార్టీపై కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు



- ❖కవితతో పార్టీ ఎవరు పెట్టించారో అందరికీ తెలుసన్న కేఏ పాల్
- ❖అందుకే ఆ పార్టీలో మాజీలు చేరడం లేదని వ్యాఖ్య
- ❖కవిత సీఎం పదవి అడిగితే తండ్రి నిరాకరించారన్న పాల్
- ❖యుద్ధం ఆపేందుకు ట్రంప్‌తో చర్చలు జరిపే పనిలో ఉన్నానన్న కేఏ పాల్

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కవితపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా - మిగతా 2 లో

## స్వదేశానికి రప్పించేందుకు వేగంగా చర్యలు

మొదటిపేజీ తరువాయి – తనను కాపాడాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు పంపిన వీడియో సందేశంపై ఆయన తక్షణమే స్పందించారు. ఆమెను వెంటనే స్వదేశానికి రప్పించాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం గ్రామానికి చెందిన దూదేకుల షెహనాజ్ అనే మహిళ, పని చేసే చోట యజమానుల వేధింపులు తాళలేకపోయింది. "పవన్ కల్యాణ్ అన్నా కాపాడన్నా" అంటూ రోదిస్తూ ఆమె సోషల్ మీడియా ద్వారా పంపిన వీడియో ఉప ముఖ్యమంత్రిని కదిలించింది. తనకు తిండి, నీళ్లు కూడా పెట్టకుండా కొడుతున్నారని, ప్రాణాలు పోయేలా ఉన్నాయని ఆమె తన ఆవేదనను వెలిబుచ్చారు. ఈ వీడియో చూసి చలించిన పవన్ కల్యాణ్, షెహనాజ్‌ను వెంటనే స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. దీంతో ఉప ముఖ్యమంత్రి కార్యాలయం రంగంలోకి దిగింది. అధికారులు వెంటనే షెహనాజ్ భర్త ద్వారా ఒమన్‌లోని ఏజెంట్‌తో మాట్లాడారు. అదే సమయంలో, మస్కట్‌లోని భారత దౌత్య కార్యాలయాన్ని, భారత విదేశాంగ శాఖ అధికారులను సంప్రదించి, ఆమెను వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. షెహనాజ్‌ను సురక్షితంగా స్వదేశానికి రప్పించే ఈ ప్రక్రియను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.ధ

## ఇజ్రాయెల్‌ను బెంబేలెత్తిస్తున్న హిజ్బుల్లా డ్రోన్లు

మొదటిపేజీ తరువాయి – స్వయంగా విడుదల చేసింది. సాధారణంగా డ్రోన్లను రేడియో సిగ్నల్స్ ద్వారా నియంత్రిస్తారు. ఇజ్రాయెల్ తన సాంకేతికతతో ఆ సిగ్నల్స్‌ను జామ్ చేసి డ్రోన్లను నిర్వీర్యం చేస్తుంది. అయితే, హిజ్బుల్లా వాడుతున్న ఈ కొత్త డ్రోన్లు ఆపరేటర్‌కు ఒక సన్నని ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌తో అనుసంధానమై ఉంటాయి. దాదాపు 15 కిలోమీటర్ల పొడవు ఉండే ఈ కేబుల్ కంటికి కనిపించకపోవడంతో, డ్రోన్‌ను గుర్తించడం, దానిపై దాడి చేయడం ఇజ్రాయెల్ సైన్యానికి కష్టంగా మారింది. చైనా లేదా ఇరాన్ నుంచి తెప్పించిన ఈ డ్రోన్లకు, రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో వాడిన ఫైబర్ ఆప్టిక్ పరిజ్ఞానాన్ని హిజ్బుల్లా జతచేసింది. ఈ డ్రోన్లు చాలా చిన్నవిగా ఉండి, గ్రెనేడ్ల వంటి పేలుడు పదార్థాలను మోసుకెళతాయి. వీటిని "చౌకైన, అదృశ్య, కచ్చితమైన కిల్లర్లు"గా అభివర్ణిస్తున్నారు. ఈ ముప్పును ఎదుర్కోవడానికి ఇజ్రాయెల్ సైన్యం సరిహద్దుల్లో వలలు, ఇతర భౌతిక అడ్డంకులు ఏర్పాటు చేస్తోంది. ఎలక్ట్రానిక్ యుద్ధంలో ఆరితేరినప్పటికీ, ఈ తక్కువ ఖర్చు ఆయుధం తమకు పెను సవాల్‌గా మారిందని, దీనిని ఎదుర్కొనేందుకు ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నామని ఇజ్రాయెల్ అధికారులు అంగీకరిస్తున్నారు.

## భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో నవశకం

మొదటిపేజీ తరువాయి – పనిచేస్తున్న స్టార్టప్ 'గెలాక్సీఐ స్పేస్' అభివృద్ధి చేసిన 'మిషన్ దృష్టి' శాటిలైట్‌ను ఆదివారం విజయవంతంగా ప్రయోగించారు. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. దేశీయ ప్రైవేట్ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థలో ఇది ఒక కీలక ముందడుగుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. సుమారు 190 కిలోల బరువున్న 'మిషన్ దృష్టి', ఇప్పటివరకు ఒక భారతీయ ప్రైవేట్ సంస్థ నిర్మించిన అతిపెద్ద ఉపగ్రహంగా రికార్డు సృష్టించింది. అంతేకాకుండా, ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి 'ఆప్టోసార్' టెక్నాలజీ కలిగిన శాటిలైట్ కావడం విశేషం. ఈ విజయంతో గెలాక్సీఐ స్పేస్, అంతరిక్ష సాంకేతికతలో సరికొత్త హద్దులను చెరిపేస్తున్న స్టార్టప్‌ల సరసన నిలిచింది. ఈ చారిత్రక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. గెలాక్సీఐ వ్యవస్థాపకులు, యావత్ బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్'లో స్పందిస్తూ, "మన అంతరిక్ష ప్రయాణంలో గెలాక్సీఐ వారి మిషన్ దృష్టి ఒక ప్రధాన విజయాన్ని సూచిస్తుంది. ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ శాటిలైట్, భారతదేశంలో ప్రైవేటుగా నిర్మించిన అతిపెద్ద శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగించడం మన యువత ఆవిష్కరణల పట్ల, దేశ నిర్మాణం పట్ల ఉన్న అభిరుచికి నిదర్శనం. గెలాక్సీఐ వ్యవస్థాపకులకు, మొత్తం బృందానికి నా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.

## తమిళనాడులో ఫలితాలకు ముందే టెన్షన్

మొదటిపేజీ తరువాయి – వేడెక్కాయి. హంగ్ అసెంబ్లీ ఏర్పడవచ్చన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాల నేపథ్యంలో నటుడు సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (ఎఖ) పార్టీ అప్రమత్తమైంది. ఫలితాల అనంతరం తమ ఎమ్మెల్యేలు చేజారిపోకుండా ఉండేందుకు 'రిసార్ట్ రాజకీయాలకు' సిద్ధమవుతోంది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం గెలిచిన ఎమ్మెల్యేలను మహాబలిపురం సమీపంలోని పూంజేరిలో ఉన్న ఓ ప్రైవేట్ రిసార్టుకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 100 మందికి పైగా బస చేసేందుకు వీలుగా ఈ రిసార్టును సిద్ధం చేయాలని విజయ్ పార్టీ ముఖ్య నేతలకు సూచించినట్లు తెలిసింది. మే 4న ఫలితాలు వెలువడిన వెంటనే గెలిచిన అభ్యర్థులను ఇక్కడికి తరలించనున్నారు. గతవారం ఎగ్జిట్ పోల్స్ వెలువడిన తర్వాత విజయ్ తన పార్టీ అభ్యర్థులతో సమావేశమయ్యారు. గెలిచిన తర్వాత ఎవరూ ఎక్కడికీ వెళ్లవద్దని, వెంటనే పనైయూర్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయానికి రావాలని ఆయన స్పష్టం చేశారు. దీంతో పాటు, కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఎదురైనా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ వింగ్‌ను కూడా అప్రమత్తం చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రత కల్పించాలని ఎన్నికల సంఘాన్ని కోరాల్సిందిగా పార్టీ జనరల్ సెక్రటరీ ఆధవ్ అర్జునను విజయ్ ఆదేశించారు. మరోవైపు, అధికార డీఎంకే మాత్రం తాము అతిపెద్ద పార్టీగా అవతరించి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తోంది.

## ఏపీలో విద్యుత్ వినియోగదారులకు గుడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి – గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో వేసవి డిమాండ్ ఎంత పెరిగినా విద్యుత్ కోతలు విధించడానికి వీల్లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. అధికారికంగా గానీ, అనధికారికంగా గానీ ఎక్కడా కరెంట్ పోకూడదని ఆయన స్పష్టం చేశారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి విద్యుత్తు సంస్థల ఛైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లతో (సీఎండీలు) మంత్రి నిన్న టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. వేసవిలో విద్యుత్ సరఫరా పరిస్థితిపై సమీక్షించారు. రాష్ట్రంలో సరిపడా విద్యుత్ అందుబాటులో ఉందని చెబుతున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు ఎందుకు వస్తున్నాయని మంత్రి అధికారులను ప్రశ్నించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. అధిక వేడి కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ అవ్వడం, అకాల వర్షాలతో సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల కొన్నిచోట్ల స్థానికంగా అంతరాయాలు ఏర్పడుతున్నాయని వివరించారు. కారణం ఏదైనా ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని మంత్రి సూచించారు. తాత్కాలికంగా సమస్యలు వచ్చినా యుద్ధప్రాతిపదికన స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.c

## ప్రమోషన్ల అంశంపై కీలక నిర్ణయం



మొదటిపేజీ తరువాయి – నుంచి పదోన్నతి అంశంతో పాటు ఉద్యోగుల సర్దుబాటు ప్రక్రియను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అన్ని ప్రభుత్వ విభాగాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను సోమవారం లోపే పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించింది. ముఖ్యంగా కమర్షియల్ టాక్స్ శాఖతో పాటు అన్ని హెచ్‌ఓడీల్లో గెజిటెడ్ పోస్టుల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించింది. లోకల్ క్యాడర్ పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన కొత్త ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్ చట్టం అమల్లోకి రాకముందే ఈ ప్రమోషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అలానే భవిష్యత్తులో సీనియారిటీకి సంబంధించిన సమస్యలు తలెత్తకుండా చూసేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటుంది.ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి సర్కార్ బంపర్ న్యూస్.. ఈ క్రమంలోనే కూటమి సర్కార్ ప్రత్యేక క్లియరెన్స్ డ్రైవ్‌ను చేపట్టి.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణయించిన తేదీలోగా పదోన్నతల వ్యవహారాన్ని పూర్తి చేయాలని సూచించింది. మరోవైపు చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతుల అంశంలో ఈ–డీపీసీ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు మరింత పారదర్శకం చేసింది. ఈ–డీపీసీ వల్ల ఏప్రిల్, ఆగస్టులో పదోన్నతులు రావాల్సిన వారికి ముందుగానే నవంబరు, డిసెంబరులో వచ్చాయి. కానీ అన్ని స్థాయిలలో, అన్ని శాఖల్లో ఇది జరగడం లేదు. దాదాపు అన్ని ప్రభుత్వ శాఖల్లో పదోన్నతులు పెండింగ్‌లో ఉన్నాయని ఉద్యోగులు తెలిపారు. దీంతో త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు

మొదటిపేజీ తరువాయి – రాజకీయ దుమారం చెలరేగింది. ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘాటైన బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని అన్నారు. సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరని ఆయన హెచ్చరించారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని కేటీఆర్ తన లేఖలో తీవ్రస్థాయిలో విమర్శించారు. "ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 7 ముమ్మాటికీ ఫీజుల పథకానికి పాతరేసేందుకు చేస్తున్న కుటిల ఎత్తుగడ. దీనివల్ల 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుంది. ఇది నిరుపేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసే వెన్నుపోటు చర్య" అని కేటీఆర్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవోను వెంటనే వెనక్కి తీసుకుని, విద్యార్థి లోకానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కొనసాగించిందని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ పథకానికి గ్రహణం పట్టిందని విమర్శించారు. గత రెండున్నరేళ్లుగా సుమారు 10 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలను చెల్లించలేదని, ఇప్పుడు విద్యార్థుల ఖాతాల్లో నేరుగా డబ్బులు వేస్తామంటే ఎవరూ నమ్మరని కేటీఆర్ అన్నారు. బకాయిలు పేరుకుపోవడంతో 2500కు పైగా కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. నిధులు అడిగిన వారిని వన్–టైమ్ సెటిల్మెంట్, టోకెన్ల పేరుతో మభ్యపెట్టారని, నిరసన తెలిపితే విజిలెన్స్ దాడులతో బెదిరించారని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్థ పాలన వల్లే గురుకులాల్లో 142 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ వేలాది మంది సరైన భోజనం లేక ఆసుపత్రుల పాలవుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవైపు 3.75 లక్షల కోట్ల అప్పులు చేసిన ప్రభుత్వం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు మాత్రం ఒక్క రూపాయి విడుదల చేయకపోవడం దుర్మార్గం. రైతుబంధును మూడుసార్లు ఎగ్గొట్టి రైతులను దగా చేశారు. ఇప్పుడు ఫీజుల పథకానికి మంగళం పాడేందుకు దొడ్డిదారులు వెతుకుతున్నారు" అని కేటీఆర్ దుయ్యబట్టారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని కేటీఆర్ హెచ్చరించారు. "ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలి. లేదంటే 14 లక్షల మంది విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరిస్తాం. ఇప్పటికే రైతుల ఆందోళనలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. దీనికి విద్యార్థుల ఆగ్రహం కూడా తోడైతే ముఖ్యమంత్రి, మంత్రులు రోడ్లపై తిరగలేని పరిస్థితి వస్తుంది" అని కేటీఆర్ తన లేఖలో స్పష్టం చేశారు.

# కవిత పార్టీపై కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి – పర్యటనలో ఉన్న ఆయన కవిత ఏర్పాటు చేసిన పార్టీపై స్పందిస్తూ ఓ వీడియోను విడుదల చేశారు. ఆమెతో పార్టీని ఎవరు పెట్టించారో అందరికీ తెలుసని, అందుకే మాజీ ప్రజాప్రతినిధులు ఎవరూ ఆ పార్టీలో చేరడం లేదని అన్నారు. అవినీతి, కుటుంబ, కుల పార్టీలను ఎవరూ నమ్మవద్దని కోరారు. ఆమె స్థాపించిన పార్టీ వల్ల ఎవరికీ ప్రయోజనం లేదని విమర్శించారు. కేవలం తండ్రితో ఉన్న గొడవ కారణంగానే ఆమె పార్టీని ఏర్పాటు చేశారు తప్ప మరో కారణం లేదని అన్నారు. తాను అమెరికా పర్యటనలో బిజీగా ఉన్నానని, అందువల్లే తెలంగాణ రాజకీయాలపై దృష్టి సారించలేకపోయానని పేర్కొన్నారు. గతంలో కవిత తన తండ్రిని ముఖ్యమంత్రి పదవి అడిగారని, అందుకు కేసీఆర్ నిరాకరించారని పేర్కొన్నారు. 2008లోనే కవిత తన వద్దకు వచ్చి పార్టీ కోసం రూ.10 కోట్లు ఇవ్వాలని అడిగారని, తాను రూ.15 కోట్లు ఇవ్వాలనుకున్నానని చెప్పారు. కానీ కవితకు ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని కేసీఆర్ కోరడంతో ఆగిపోయానని చెప్పారు. తన ఆస్తులను కాపాడుకోవడం కోసమే కవిత పార్టీని ఏర్పాటు చేశారని ఆరోపించారు. దోచుకున్న డబ్బుల విషయంలో షర్మిలకు ఎలాగైతే అన్నతో విభేదాలు వచ్చాయో, కవితకు తన కుటుంబంతో అలాగే వచ్చాయని అన్నారు.

**అమెరికా, ఇరాన్ యుద్ధంపై..**

అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతోన్న యుద్ధాన్ని ఆపేందుకు తాను డొనాల్డ్ ట్రంప్‌తో చర్చలు జరిపే పనిలో ఉన్నానని అన్నారు. ఈ యుద్ధం ఆగకపోతే ప్రపంచవ్యాప్తంగా ఉన్న 850 కోట్ల మంది తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్‌తో పాటు ఎందరో దేశాధినేతలు తన సలహాలు, సూచనలు తీసుకుంటారని వ్యాఖ్యానించారు. తాను అప్పులు తీసుకువచ్చి తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి చేయగలనని చెప్పారు.

# తెలంగాణ కేబినెట్‌లో భారీ మార్పులు..?

మొదటిపేజీ తరువాయి – ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి లాంటి నేతలు మంత్రి పదవి కోసం హైకమాండ్‌పై ఒత్తిడి కూడా పెంచుతున్నారు. గతంలో పార్టీ హైకమాండ్ మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిందని.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నారు. మే నెలలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందనే ప్రచారం నేపథ్యంలోనే మంత్రి రాజ్ గోపాల్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. కాంగ్రెస్ అధిష్టానం తనకు ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే మంత్రి పదవి వస్తుందని నమ్మకం తనకు ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే రెడ్డి కోటాలో మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కూడా మంత్రి పదవి కోసం సీరియస్ గా ప్రయత్నాలు చేస్తుండటంతో.. రాజ్ గోపాల్ రెడ్డికి ఇస్తారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. అయితే ప్రస్తుతమున్న మంత్రుల్లో ఇద్దరు లేదా ముగ్గుర్ని తప్పిస్తే.. రాజ్ గోపాల్ రెడ్డి.. బెర్త్ ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు మంత్రి పదవి కోసం ఎమ్మెల్సీ విజయశాంతి కూడా గట్టి ప్రయత్నాలే చేస్తున్నారని సమాచారం. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ద్వారా.. మంత్రి పదవి కోసం హోస్టిన పెద్దలతో టచ్ లోకి వెళ్లారట. అయితే మహిళా నేత కావడం.. బీసీ కూడా కావడంతో మంత్రి దక్కుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక ఈఓ మంత్రి పదవిని ఎస్సీ సామాజికవర్గానికి ఇవ్వాలని హైకమాండ్ భావిస్తే.. మాత్రం.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేరును సీరియస్ గా పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు మంత్రివర్గంలో ఎస్టీలకు అవకాశం లేకుండా పోయింది. దాంతో ఈసారి ఓ ఎస్టీ నేతకు మంత్రి పదవి ఇచ్చే అంశాన్ని హైకమాండ్ సీరియస్ గా పరిశీలిస్తోందట. రాష్ట్రంలో ఎస్టీల జనాభా పెరిగిన నేపథ్యంలో వారికి ఓ పదవి ఇచ్చే ఆలోచనలో ఉందట. అయితే మంత్రి పదవి రేసులో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్లను హైకమాండ్ పరిశీలన చేస్తోందట. కానీ ఉన్నవే రెండు పదవులు కావడంతో.. ఈ పదవులు ఎవరికి ఇస్తారనేది ఇంట్రెస్టింగ్ గా మారింది. మొత్తంగా ఈసారి మంత్రివర్గంలో ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులను తప్పిస్తారనే చర్చ జరుగుతోంది. రెండున్నరేళ్లుగా కొందరు మంత్రుల ఫర్మార్మెన్స్ ఊహించిన స్థాయిలో లేదని పార్టీ హైకమాండ్ భావిస్తోందట. మరోవైపు కొందరు మంత్రులు తరచూ వివాదాల్లో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురికి పదవుల నుంచి తప్పించి.. వారికి పార్టీ పదవులు కట్టబెట్టే ఆలోచనలో పార్టీ పెద్దలు ఉన్నారని సమాచారం. మరో రెండేళ్ల తర్వాత తిరిగి అధికారం నిలబెట్టుకోవాలంటే ఈసారి కొందరు మంత్రులకు పార్టీ పదవులు కట్టబెట్టి.. పార్టీని మరింత గ్రౌండ్ లెవల్ కు తీసుకెళ్లే ఆలోచన చేస్తున్నారట. అయితే పార్టీ పదవుల నుంచి ఎవరెవర్ని తప్పిస్తారనేది మాత్రం.. మరో వారం రోజుల్లో క్లారిటీ వస్తుందని అంటున్నారు.. ఏదీ ఏమైనా హస్తం పార్టీలో పదవుల భర్తీ మరోసారి హాట్ టాపిక్ అవుతోంది.

# సీట్లు, మ్యాజిక్ ఫిగర్ లెక్కలు ఇవే!

మొదటిపేజీ తరువాయి – పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. మొత్తం 824 సీట్ల ఫలితాలు సాయంత్రం నాటికి స్పష్టమవ్వనున్నాయి. ఐతే.. కౌంటింగ్ మొదలైన 2, 3 గంటల్లోనే ఆధిక్యాలను బట్టీ.. మనకు ఓ పిక్చర్ వచ్చేస్తుంది. సో.. మనకు థ్రిల్ మొత్తం మధ్యాహ్నం లోపే ఉంటుంది. ఇవి కేవలం ఎన్నికల ఫలితాలు కాదు.. సాధారణ ప్రజల జీవనాలు, ఉపాధి, అభివృద్ధి, భద్రతపై ప్రభావం చూపే నిర్ణయాలు. ఈ ఎన్నికలు 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రధాన పరీక్షగా పరిగణిస్తున్నవి. ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ లో లైవ్ అప్‌డేట్స్ అందుబాటులో ఉంటాయి. అలాగే.. న్యూస్18 తెలుగులో కూడా మనం లైవ్ అప్‌డేట్స్ చూడవచ్చు. మనం ఎన్నికల సంఘం ఆధారాలతో, అధికారిక సమాచారంతో వివరాలు చూద్దాం.

అసోం: 126 సీట్లు. మ్యాజిక్ ఫిగర్. 64. ఇప్పటికి నేతృత్వంలోని అధికారంలో ఉంది. హిమంత బిశ్వ శర్మ సీఎం. ప్రధాన పోటీ.. చీణూ జం కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమితో ఉంది. మూడోసారి మళ్లీ చీణూ రావచ్చనే అంచనాలున్నాయి.

కేరళ: 140 సీట్లు. మ్యాజిక్ ఫిగర్ 71. ూణఖీ (పినరయి విజయన్) అధికారంలో ఉన్నారు. ప్రధాన పోటీ (కాంగ్రెస్) జం చీణూ. ఇక్కడ త్రిముఖ పోటీ తీవ్రంగా ఉన్నా.. ఎగ్జిట్ పోల్స్ మాత్రం ఎక్కువగా ఖణఖీ రావచ్చని అంచనా వేశాయి.

తమిళనాడు: 234 సీట్లు. మ్యాజిక్ ఫిగర్ 118. ఐవీఖ నుంచి సీఎంగా వీ.ఖ. స్టాలిన్ అధికారంలో ఉన్నారు. ప్రధాన పోటీ: ఐవీఖం జం టీవీకే (సోలో)గా ఉంది. అంటే త్రిముఖ పోరు ఉంది. ఈ ఎన్నికల్లో టీవీకే బిగ్ డిస్టర్బర్‌గా ఉద్భవించింది. అంటే ఎవరికీ మెజార్టీ రాకుండా హంగ్ వస్తుందేమో అనే సందేహాలు ఉన్నాయి.

పశ్చిమ బెంగాల్: 294 సీట్లు ఉండగా.. 293కి కౌంటింగ్ ఉంది. ఒక్క సీటుకి రీపోల్ ఉంటుంది. మ్యాజిక్ ఫిగర్ 148. ఈ మ్యాజిక్ ఫిగర్ మాత్రం 294 సీట్లకి సంబంధించి ఉంది. నుంచి సీఎంగా మమతా బెనర్జీ అధికారంలో ఉన్నారు. నాలుగోసారి పవర్ కోసం ప్రయత్నిస్తున్నారు. ప్రధాన పోటీ.. ూవీజ జం దీజ్రీగా ఉంది. ఇది అతి ప్రధాన యుద్ధక్షేత్రంగా ఉంది. ఎక్కువగా బీజేపీ రావచ్చనే ఎగ్జిట్ పోల్స్ అంచనాలున్నాయి.

**పుదుచ్చేరి:**

30 ఎన్నికైన సీట్లు ఉన్నాయి. కానీ మొత్తం 33 ఉంటాయి. వాటిలో 3 నామినేటెడ్ సీట్లు ఉంటాయి. మ్యాజిక్ ఫిగర్ 17 లేదా 16o ఉంటుంది. (చీ. రంగస్వామి) అధికారంలో ఉంది. ప్రధాన పోటీ: గా ఉన్నా.. మళ్లీ ఎన్డీయే రావచ్చనే అంచనాలున్నాయి.

కౌంటింగ్ వివరాలు: ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్స్‌తో మొదలవుతాయి, తర్వాత జుఎవీలు లెక్కిస్తారు. అధికారిక ఫలితాలు సాయంత్రం 5 గంటల్లోగా రావచ్చని ఆశిస్తున్నారు. ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల వివరాలు రాష్ట్ర వారీగా వేర్వేరుగా ఉన్నాయి. వందల సంఖ్యలో స్ట్రాంగ్ రూమ్‌లు ఉండగా.. భారీ భద్రత కల్పించారు.

అసోం: దీజ్రీ మళ్లీ అధికారం నిలుపుకుంటే అభివృద్ధి, సరిహద్దు భద్రత కొనసాగుతాయి. కాంగ్రెస్ గెలిస్తే సామాజిక సమతౌల్యం మారవచ్చు. సాధారణ ప్రజలకు టీ, ఆయిల్, ఉపాధి సంబంధిత పథకాలు ప్రభావితం అవుతాయి.

కేరళ: ూణఖీ మూడోసారి గెలిస్తే కమ్యూనిస్ట్ మోడల్ కొనసాగుతుంది. ఖణఖీ వస్తే సెంట్రిస్ట్ పాలసీలు ఉంటాయి. ఆరోగ్యం, విద్యపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

తమిళనాడు: ఐవీఖ రెండో టర్మ్‌తో ద్రవిడ మోడల్ కొనసాగుతుంది. బలం చూపిస్తే యువత, సినిమా రాజకీయాలు కొత్త మలుపు తిరుగుతాయి. ఉద్యోగాలు, రైతు సంక్షేమం కీలకంగా ఉంటుంది. అన్నాడీఎంకే, బీజేపీ కూటమి వస్తే.. ద్రవిడ మోడల్, కేంద్ర నిర్ణయాలతో పాలన సాగుతుంది.

బెంగాల్: ఫలితం దేశవ్యాప్త రాజకీయాలను మార్చేస్తుంది. మహిళా భద్రత, ఉపాధి, పరిశ్రమలు ప్రజలకు ముఖ్యం. తృణమూల్ గెలిస్తే.. దీదీ.. ఇండియా కూటమిని తేలిగ్గా తీసిపారేసే పరిస్థితి రావచ్చు. తానే ఆ కూటమిని నడిపిస్తాను అనే పరిస్థితి రావచ్చు. అదే బీజేపీ వస్తే.. సరిహద్దుల నుంచి ఇతర దేశీయుల రాకను బలంగా అడ్డుకునే ఛాన్స్ ఉంటుంది.

పుదుచ్చేరి: చిన్న కేంద్ర పాలిత ప్రాంతం.. కానీ చీణూ పోటీ దక్షిణ భారతదేశ రాజకీయ ధోరణిని సూచిస్తుంది.

ఈ ఎన్నికలు ప్రజలకు ఎంత ముఖ్యం? ఉదాహరణకు, బెంగాల్‌లో మార్పు వస్తే పరిశ్రమలు, ఉద్యోగాలు పెరగవచ్చు లేదా స్థిరత్వం కొనసాగవచ్చు. తమిళనాడులో కొత్త పార్టీ బలం పొందితే యువకుల ఆకాంక్షలు మారవచ్చు. ఇలా ప్రతీ రాష్ట్రంలోనూ మార్పులు రావచ్చు.

# వైద్య పరీక్షలను ఏడాదికి ఒకసారి చేయించుకుంటే సరిపోదా.. ఎందుకు..?



ప్రస్తుత జీవనశైలిలో ఆరోగ్య సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేవలం సంవత్సరానికి ఒకసారి చేసే హెల్త్ చెకప్‌లపై మాత్రమే ఆధారపడడం సరిపోదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో ఏదైనా అసహజ లక్షణం కనిపించినప్పుడు లేదా ఏదో తేడాగా ఉంది అనే భావన కలిగినప్పుడు, తదుపరి వార్షిక పరీక్ష వరకు వేచి ఉండకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరమని వారు సూచిస్తున్నారు. ప్రత్యేకంగా కుటుంబంలో ఇప్పటికే వ్యాధుల చరిత్ర ఉన్నవారు లేదా మధుమేహం, రక్తపోటు వంటి రిస్క్ ఫ్యాక్టర్స్ ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి వారికి వైద్యులు ప్రతి 3 నుంచి 6 నెలలకు ఒకసారి పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఇది వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రించడానికి సహాయపడుతుంది.

**ప్రివెంటివ్ అవేర్‌నెస్..**

అదే విధంగా ప్రివెంటివ్ అవేర్‌నెస్ అంటే కేవలం టెస్టులు చేయించుకోవడం మాత్రమే కాదు, శరీరాన్ని అర్థం చేసుకోవడం, చిన్న మార్పులను గుర్తించడం, సమయానికి చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యమైనవి. జీవనశైలి సంబంధిత వ్యాధులను తొలిదశలో గుర్తిస్తే, వాటిని నియంత్రించడం లేదా కొన్ని సందర్భాల్లో పూర్తిగా తగ్గించడం కూడా సాధ్యమవుతుంది.

**ప్రతి ఏడాది చేయించుకోవాలి..**

వార్షిక హెల్త్ చెకలు ఆరోగ్య స్థితి గురించి ఒక సమగ్ర దృశ్యాన్ని ఇస్తాయి. కానీ అవి ఒక్కటే సరిపోవు. నిజమైన ఆరోగ్య సంరక్షణ రోజువారీ జీవనశైలిలో తీసుకునే నిర్ణయాలు, అలవాట్లు, శరీరంలో మార్పులను గమనించే శ్రద్ధలో ఉంటుంది.కాబట్టి ప్రతి ఏడాది హెల్త్ చెక్‌ప్ చేయించుకోవడం మంచిదే. అయితే అదే ఒక్కటిపై ఆధారపడకుండా, ఏడాది పొడవునా శరీర సంకేతాలను గమనిస్తూ, అవసరమైనప్పుడు వెంటనే స్పందించడం ఎంతో ముఖ్యం. ఎందుకంటే జీవనశైలి వ్యాధుల విషయంలో అప్రమత్తతే ఆరోగ్యానికి నిజమైన రక్షణగా నిలుస్తుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

# అమ్మవారి జాతర ప్రారంభం



**జి.మాడుగుల, మే 03 (అఖండ భూమి న్యూస్):** మత్స్య మాడుగులమ్మ తల్లి జాతర ఆదివారం ఘనంగా ప్రారంభం అయ్యింది. మాజీ మంత్రి మణికుమారి గృహం నుండి ఘటాలు ఊరేగిపుగా శతకం పట్టు వద్దా తీసుకు వచ్చి ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో .మాజీ మంత్రి బాలరాజు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రామరాజు, కార్యదర్శి రెడ్డి బాబు, మాజీ ఎంపీపీ వెంకట గంగరాజు, ఎంపిటిసి విజయ కుమారి,భగవాన్ రాజు, భగవాన్ రాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహం ఏర్పాటు



జి.మాడుగుల మే 03 (అఖండ భూమి న్యూస్): మత్స్య మాడుగులమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారి మెట్ల సమీపంలో ఆదివారం తల్లి విగ్రహం వద్దాది శ్రీనివాస్ రావు దంపతులు వేదపండితుల మంత్రిచరణతో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి మణికుమారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామి ఆలయానికి ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి రూ.1,00,116 బుజ్జి విరాళం



ఏలేశ్వరం, మే 03 (అఖండ భూమి న్యూస్): కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ప్రారంభానికి సిద్ధమవుతున్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయానికి ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) విరాళం అందించారు.ఆలయ నిర్మాణం,అభివృద్ధి కోసం రూ.1,00,116ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గొల్లపల్లి చిన్నా,సుంకర సత్యనారాయణ కూడా పాల్గొన్నారు.ఆలయ ప్రారంభోత్సవ ఏర్పాట్లు కొనసాగుతున్నాయని,భక్తుల సహకారంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వజ్రప్రహార్ ఆపరేషన్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు

--కార్డెన్ సెర్చ్‌లో 8 వాహనాలు స్వాధీనం

--నేరాలపై ఉక్కుపాదం





కాకినాడ మే 03 (అఖండ భూమి న్యూస్): జిల్లాలో నేరాల నియంత్రణే లక్ష్యంగా 'వజ్రప్రహార్' ఆపరేషన్‌లో భాగంగా కాకినాడ జిల్లా పోలీసులు విస్తృత స్థాయి కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఎస్పీ జి బింధు మాధవ్ ఆదేశాల మేరకు ఏఎస్పీ పాటిల్ దేవ్ రాజ్ మనీష్ పర్యవేక్షణలో గొల్లప్రోలు,సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిల్లో ఆదివారం తెల్లవారు జామున నుంచి ఈ తనిఖీలు చేపట్టారు.పిఠాపురం సీఐ జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాటిపర్తి ప్రాంతంలో 38 ద్విచక్ర వాహనాలను తనిఖీ చేయగా,పత్రాలు లేని 4 వాహనాలను స్వాధీనం చేసుకుని గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అదేవిధంగా పోర్ట్ సీఐ పి సునీల్ కుమార్, సర్పవరం ఎస్సై ఎన్ లక్ష్మణస్వామి బృందం కొండేలుపేటలో 15 వాహనాలను తనిఖీ చేసి 4 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుంది.వాహనదారులు సరైన పత్రాలు సమర్పించి వాహనాలను తిరిగి పొందవచ్చని పోలీసులు తెలిపారు.తనిఖీల్లో భాగంగా సారా కేసుల్లో పాత నేరస్తులను గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించారు.అనుమానాస్పద వ్యక్తుల గుర్తింపు,అక్రమ చొరబాట్ల నియంత్రణ,అసాంఘిక కార్యకలాపాల అరికట్టడం లక్ష్యంగా ఈ ఆపరేషన్ కొనసాగింది.అదేవిధంగా మైనర్ డ్రైవింగ్,హెల్మెట్ వినియోగం,మహిళల భద్రత, పోక్సో చట్టం,బాల్య వివాహాల దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు ఎస్సై బి రామకృష్ణ,పిఠాపురం టౌన్ ఎస్సై వి మణికుమార్,పిఠాపురం రూరల్ ఎస్సై షేక్ జానీ భాషా,యు కొత్తపల్లి ఎస్సై జి వెంకటేష్,పిఠాపురం టౌన్ అడిషనల్ ఎస్సై డి.లోకేష్,సర్పవరం ఎస్సై ఎన్. లక్ష్మణస్వామి మరియు పిఠాపురం సర్కిల్ సిబ్బంది, కాకినాడ 2 టౌన్,సర్పవరం,పోర్ట్ పోలీస్ స్టేషన్ల సిబ్బంది,స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్రమంత్రి మల్లిపూడి సంజీవరావు 98వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

నివాళులర్పించిన పీసీసీ సభ్యులు ధరణాలకోట శ్రీను



ప్రత్తిపాడు, మే 03 (అఖండ భూమి న్యూస్): మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ మల్లిపూడి శ్రీరామ సంజీవరావు 98వ జయంతి సందర్భంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు.ప్రత్తిపాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ సభ్యులు ధరణాలకోట శ్రీను ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నేతలు సంజీవరావు ప్రజాసేవలను స్మరించుకున్నారు.ఆయన రాజకీయ జీవితం ప్రజలకు మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నేతి వెంకటేశ్వరరావు,ఎస్ కోటేశ్వరరావు,మాదే మోష తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు వచ్చే ఎన్యుమినేటర్లు, సూపర్వైజర్లకు సహకరించాలి. తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు



మాచవరం మే 03 (అఖండ భూమి న్యూస్): మాచవరం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రస్తుతం భారత జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఇంటి పట్టిక జనాభా లెక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమం దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పన మరియు ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ప్రణాళికకు అత్యంత కీలకమైంది అన్నారు మాచవరం మండల ప్రజలందరూ తమ గ్రామాలకు వచ్చే ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు పూర్తిగా సహకరించి, కుటుంబ సభ్యుల వివరాలు, గృహ వివరాలు మరియు అవసరమైన సమాచారాన్ని కచ్చితంగా అందజేయాలన్నారు.. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.ప్రతి కుటుంబం తమ వివరాలను సరిగ్గా అందించడం ద్వారా ప్రభుత్వానికి గ్రామాల వారీగా అవసరాల అంచనా వేయుటకు, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, గృహ నిర్మాణం, ఉపాధి వంటి రంగాలలో సరైన ప్రణాళికలు రూపొందించుటకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు

# మొల్లేరు పంచాయతీలో తాగునీరు డ్రైనేజీ సంక్షోభం గ్రామస్తుల ఆగ్రహం







**గంగవరం, మే 03 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా గంగవరం మండలం మొల్లేరు పంచాయతీ పరిధిలో తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు తీవ్రరూపం దాల్చడంతో గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బి.శివరాంపట్నం గ్రామంతో పాటు మొల్లేరు గ్రామం సెకండ్ వార్డ్ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.

### తాగునీటి కోసం అవస్థలు

పంచాయతీ పరిధిలో ఉన్న పలు బోర్లు చాలా కాలంగా పనిచేయకపోవడంతో గ్రామాల్లో తాగునీటి కొరత నెలకొంది. బి.శివరాంపట్నం గ్రామంలో బోర్లు చెడిపోవడంతో ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. మొల్లేరు పంచాయతీ కార్యాలయం పక్కన ఉన్న బోరు కూడా పనిచేయకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేసింది.

### వేసవిలో మరింత కష్టాలు

ప్రస్తుతం వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి కొరత మరింత పెరిగే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్పందించి చెడిపోయిన బోర్లను మరమ్మతు చేసి గ్రామాలకు తగినంత తాగునీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

### డ్రైనేజీలు శుభ్రం చేయక దుర్వాసన

మొల్లేరు గ్రామం సెకండ్ వార్డ్‌లో గత సంవత్సరం నుంచి డ్రైనేజీలను శుభ్రపరచకపోవడంతో కాలువలు మూసుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. దోమలు అధికమవడంతో ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు.

### పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంపై విమర్శలు

ఈ సమస్యలను పలుమార్లు పంచాయతీ సిబ్బందికి, అధికారులకు తెలియజేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా "మీరు మనుషులు పెట్టుకుంటే నేను అమౌంట్ ఇస్తాను" అని పంచాయతీ కార్యదర్శి చెప్పినట్లు గ్రామస్తులు ఆరోపిస్తూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజాప్రతినిధులపై అసంతృప్తి

గ్రామ సమస్యలపై ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు స్పందించకపోవడం పట్ల గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణాభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, గ్రామాల్లో మాత్రం మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవని విమర్శించారు.

### తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడంతో పాటు పనిచేయని బోర్లను మరమ్మతు చేసి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఏజెన్సీ గ్రామాలకు బీటీ రోడ్లు వేయాలి: ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్





**దేవీపట్నం, మే 03 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని మారుమూల ఏజెన్సీ గ్రామాలకు తక్షణమే బీటీ రోడ్లు నిర్మించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సదుపాయాల లేమితో ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### చిన్న వర్షానికే చెరువులా మారుతున్న రహదారులు

ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి దయనీయంగా ఉందని, నిండు వేసవి కాలంలో చిన్న వర్షం కురిసినా రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని తెలిపారు. పల్లెలకు వెళ్లే మార్గాలు మట్టి బురదగా మారి ప్రజల రాకపోకలకు ఆటంకం కలుగుతోందన్నారు.

### అంబులెన్స్ వెళ్లలేని దుస్థితి

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయినా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనేక ఏజెన్సీ గ్రామాలకు ఇప్పటికీ అంబులెన్స్ వెళ్లే స్థితి లేదని విమర్శించారు. గ్రామాల్లో ఎవరైనా అనారోగ్యానికి గురైనా, పాము కాటుకు గురైనా, అడవి జంతువుల దాడికి గురైనా, గర్భిణీలు పురిటి నొప్పులతో బాధపడినా ఇంకా డోలీల్లో మోసుకెళ్లే పరిస్థితి కొనసాగుతోందన్నారు.

### ఆర్టికల్ 21 ఉల్లంఘనగా వ్యాఖ్య

కంప్యూటర్ యుగంలో ప్రపంచం అంతరిక్షంలోకి రాకెట్లు పంపుతున్న సమయంలో కూడా ఏజెన్సీ గ్రామాలకు ప్రాథమిక రవాణా సదుపాయాలు కల్పించలేకపోవడం దురదృష్టకరమన్నారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కుకు విరుద్ధమని పేర్కొన్నారు.

### అధికారులకు వినతిపత్రాలు

ఏజెన్సీ గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రంపచోడవరం ఐటీడీఏ పీవో, ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ తదితర అధికారులకు ఇప్పటికే వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. అధికారులు అంచనాలు సిద్ధం చేసినప్పటికీ పనులు ప్రారంభం కాలేదన్నారు.

### ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయన్న ఆవేదన

రోడ్లు లేకపోవడంతో అత్యవసర సమయాల్లో డోలీల్లో తరలిస్తూ అమాయక గిరిజనుల ప్రాణాలు కోల్పోతున్నాయని తెల్లం శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి షెడ్యూల్డ్ ప్రాంతాల మారుమూల గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారం విష్ణు చైతన్య దొర తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రమైన జాతీయ యువజన విధానాన్ని ప్రవేశపెట్టాలి.

దేవనకొండలో ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం...



దేవనకొండ, మే 03 (అఖండ భూమి న్యూస్): సమగ్రమైన జాతీయ యువజన విధానాన్ని ప్రవేశపెట్టాలని సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసరావు డిమాండ్ చేశారు. ఆదివారం దేవనకొండలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 67 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఎం మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎమ్.రామాంజనేయులు పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర ఉద్యమం అందించిన స్ఫూర్తిని ముందు తీసుకెళ్తూ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువతను ఐక్యం చేయాలనే లక్ష్యంతో ఏఐవైఎఫ్ పనిచేస్తుందన్నారు. ఏఐవైఎఫ్ స్థాపించిన రోజు నుండి ఈ రోజు వరకు దేశవ్యాప్తంగా యువజన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, దేశంలో 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు ఇవ్వాలని, విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ప్రజా ఆరోగ్య రంగంలో మెడికల్ మాఫియాకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ ఉద్యమిస్తుందని వారన్నారు. మోడీ ప్రభుత్వం ఎన్నికలలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని లేకపోతే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు, భృతి ఇవ్వకుండా మోసం చేశారని వారన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ (బి ఎన్ఇజిఎ) ద్వారా దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని, నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ దశల వారి పోరాటం చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె. భాస్కర్, ఏఐవైఎఫ్ నాయకులు మధు, రఫీ, హరికృష్ణ, రంగస్వామి, రంగడు, కోదండ, మద్దిలేటి, వీరస్వామి,వీరేష్,శేఖర్, రఫీ,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



## కర్రీదుర్గా సుదీర్‌కు బ్రెయిన్ సర్జరీ నిమిత్తం రూ. 3,12,740 ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ ఓ సి అందజేసిన జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్

**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 03 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం రాజపూడి గ్రామానికి చెందిన కర్రీ దుర్గా సుదీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్‌కు తీవ్ర గాయాలై రాజమండ్రి సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. బ్రెయిన్ సర్జరీ నిమిత్తం అత్యవసర వైద్య ఖర్చుల కోసం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే సహాయనిధి నుండి రూ. 3,12,740/-ల ఎల్ ఓ సి ని మంజూరు చేశారు. ఆదివారం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ దుర్గా సుదీర్ కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనుమణి బాబు, రేఖ బుల్లి రాజు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, ఉప్పలపాటి బుల్లెబ్బు, బస్వా చినబాబు, చందక వెంకటరమణ, మంచాల హేమాద్రి ప్రసాద్, కర్రీ వీరబాబు, నమ్మి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై గ్రామస్థాయిలో యువకులు పోరాటానికి సిద్ధం కావాలి. ఏఐ వైఎఫ్



**పత్తికొండ మే 03 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలో గ్రామ సమస్యలపై గ్రామస్థాయిలో యువకులు పోరాటాల కు సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ జిల్లా అ ధ్యక్షులు శ్రీరాములు గౌడ్ యువతకు పి లుపునిచ్చారు.ఆదివారం ఏఐవైఎఫ్ 67 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఏఐవైఎఫ్ జెండాను మాజీ ఏఐ వైఎఫ్ నాయకులు పి.రామచంద్రయ్య పతకాన్ని ఆవిష్కరించారు అనంతరం జరిగిన మండల జనరల్ బాడీ సమావే శం పత్తికొండ సిపిఐ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఉపేంద్రాచారి అ ధ్యక్షత జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ ఏఐవైఎఫ్ నాయకులు పి. రామచంద్రయ్య,కారు మంచి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరా ములు గౌడ్ లు మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు,ఉపాధి లేక యువత ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారని, చ దువు పూర్తి చేసుకున్న యువత ఉద్యో గాలు లేక నిరుద్యోగులుగా మారుతు న్నారని,అధికారంలోకి వచ్చిన ప్రభు త్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్క రిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని గాలికి వదిలేస్తున్నా రని, ఉపాధి చూపించని వారికి,నిరు ద్యోగ భృతి ఇస్తామని చెప్పి రెండు సం వత్సరాల నుండి ఇవ్వకుండా నిరుద్యో గుల గొంతు నొక్కుతూన్నారని వారు వా పోయారు.జిల్లాలో అత్యంత వెనుకబ డిన ప్రాంతమైనటువంటి ఆలూరు ని యోజకవర్గంలో పంటల పరిరక్షణ కోసం జింకల పార్క్ ఏర్పాటు చేస్తామని చెప్పి, వాటిని విస్మరించి యువతను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కా వున ప్రభుత్వాలపై పోరాటానికి యువ త ముందుకు రావాలని పిలుపునిచ్చా రు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్,జిల్లా సమితి సభ్యులు పెద్దయ్య,మోహన్,మండల కార్యదర్శి అల్తాఫ్ బాషా,సిపిఐ మండల సహాయ కార్యదర్శి కాశీమ్ తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులు-పరమేష్, ప్రధాన కార్యదర్శి-సిద్దు, ఆర్గనైనిజింగ్ కార్యద ర్శి-రవికుమార్,ఆఫీస్ బేరర్స్.అల్తాఫ్, శి వ,మాబాషా, ఇమ్రాన్, మోహన్, వీరేష్, ఇర్ఫాన్ లతో పాటు 17మంది కార్యవ ర్గం,31సమితి సభ్యులతో నూతన కమి టీ ఎన్నుకోవడం జరిగింది.

# ఉద్యోగస్తుల నూతన కమిటీ ఏర్పాటు

**పత్తికొండ మే 3 అఖండ భూమి న్యూస్:** పత్తికొండ తాలూకా నాలుగవ తరగతి ఉద్యోగస్తుల నూతన కమిటీ ఏర్పాటు ఆదివారం స్థానిక ఏపీ ఎన్జీ జిఓ హోమ్ నందు ఏర్పాటు చేయడం జంగినది ఈ సమావేశంలో తాలూకా నూతన కార్య వర్గం ఏర్పాటుకు జిల్లా నాలుగో తరగతి జనరల్ సెక్రెటరీ ఎం.మహమ్మద్.ఆదోని తాలూకా 4వతరగతి సంఘ అధ్యక్షు డు కరుణాకరు.వారి కార్యవర్గ సభ్యు లు ఫాల్గొని ఏపీ.ఎన్జీవో తాలూకా అధ్య క్షుడు సాయిబాబా సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ క మిటీలో అధ్యక్షుడిగా బి.లక్ష్మన్న మెడి కల్ డిపార్ట్మెంట్ ,జనరల్ సెక్రెటరీగా ఈ శ్వరప్ప వెటర్నరీ డిపార్ట్మెంట్,ఎం.నాగ రాజ ట్రెజరర్ గా రెవిన్యూ డిపార్ట్మెంట్ తరఫున,హుస్సేన్ భాష వైస్ ప్రెసిడెంట్ వెటర్నరీ తరపున,శివ శంకర్ నాయక్ వైస్ ప్రెసిడెంట్ సాంఘిక సంక్షేమ శాఖ తరపున.మధు జాయింట్ సెక్రటరీ సాం ఘిక సంక్షేమ శాఖ తరపున,వి.వసంత కుమారి జాయింట్ సెక్రటరీ మెడికల్ డి పార్ట్మెంట్ తరపున ఎన్నుకున్నట్లు వా రు తెలియజేశారు అదే విధంగా ఏడు మంది బాడీ ఈసీ నెంబర్లను వారు తెలి




యజేశారు ఈ సందర్భంగా తాలూకా ప్రెసిడెంట్ సాయిబాబా మాట్లాడుతూ ఏపీఎన్జీవో సంఘానికి అనుబంధంగా ఈ సంఘం పనిచేస్తుందని అదేవిధంగా మాకు మీ సహకారం ఎల్లప్పుడూ ఉం డాలని రాబోయే రోజుల్లో ఉద్యమాలలో మీ వంతు బాధ్యతగా అందరూ పాల్గొ నేటట్లు క్లాస్ ఫోర్త్ ఎంప్లాయిస్ అందరూ కలిసికట్టుగా రావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఇందులో భాగం గా జిల్లా క్లాస్ ఫోర్త్ ఎంప్లాయిస్ సెక్రటరీ మహబూబాద్ మాట్లాడుతూ ఏపీఎన్జీ వోలకు ఎల్లప్పుడు క్లాస్ ఫోర్త్ ఎంప్లాయి స్ సహకారం ఉంటుందని వారు ఏ ఉ ద్యమానికైనా పిలుపునిస్తే ఆ ఉద్యమా నికి ఖచ్చితంగా మా వారు సహకారం అందిస్తారని ఈ సమావేశానికి సహకరిం చిన ఏపీ ఎన్జీవో తాలూకా కార్యవర్గానికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలి యజేశారు ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీ సర్ గా ఆదోని తాలూకా క్లాస్ 4 ఎంప్లా యిస్ ప్రెసిడెంట్ కరుణాకర్,వ్యవహిరిం చినట్లు వారు సందర్భంగా తెలియజేశా రు ఏడు పదవులకు ఏడు నామినేషన్లు మాత్రమే వచ్చినందున వారు ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్ కరుణా కర్ ,తెలియజేశారు ఈ సందర్భంగా కొ త్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ప్ర మాణస్వీకారం చేసి వారికి సన్మానించ డం జరిగినదని జిల్లా క్లాస్ 4 ఎంప్లాయి స్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ భాష తె లియజేశారు ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసినందుకు తాలూకాలోని నా ల్గవ తరగతి ఎంప్లాయిస్ అందరికీ కృత జ్ఞతలు తెలియజేశారు

## జంగంపల్లి లో ఘనంగా ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 3 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో మున్నూరు కాపు సదర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ నాయక మా దేవి ప్రతిష్టాపన మహోత్సవాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈనెల శనివారం నాడు ప్రారంభమైన ఉత్సవాలు ఆదివారం చండీ హోమం, తీర్థ ప్రసాద వినియోగం, సోమవారం అన్న ప్రసాద వితరణ సాయంత్రం గ్రామదేవతలకు బోనాలు సమర్పణ నిర్వహిస్తారు. మంగళవారం ఉదయం 6 గంటల నుండి పంబళ్ల వారిచే ఘటం, వేయి కండ్ల, ఈలారీ, ప్రతిమల ఎదుర్కోలు నిర్వహిస్తారు .సాయంత్రం 4 గంటలకు అమ్మవారికి బోనాల సమర్పణ ,తిరుగు బోనాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జంగంపల్లి సదర సంఘం అధ్యక్షులు స్వామి, ఒకటో సంఘం అధ్యక్షుడు మింగని బాలచంద్రం, రెండవ సంఘం అధ్యక్షుడు మే మేడుదల రాజయ్య, మూడవ సంఘం అధ్యక్షుడు గాడి రాజయ్య, మున్నూరు కాపు సదర సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్మశాన అభివృద్ధికి సదర్ సంఘం సమావేశం ఏర్పాటు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 03 (అఖండ భూమి న్యూస్):** సదర్ సంఘంల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు టిపిసిసి ప్రధాన కార్యదర్శిని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కామారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన స్మశాన అభివృద్ధికి సదర్ సంఘం సమావేశం ఏర్పాటు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, వివిధ కుల సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.,గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ., కామారెడ్డి పట్టణంలోని శిథిలవ్యవస్థలో ఉన్న వైకుంఠ దామాల అభివృద్ధి పునరుద్ధకే చేపట్టాల్సిన అవసరం ఉందని టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు పార్టీల కుల సంఘాలకు అతీతంగా స్మశాన వాటిక అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ముందుకు వచ్చిన ప్రముఖ వ్యాపారవేత తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డిని అభినందిస్తున్నామని సేవా కార్యక్రమంలో ముందుకు రావడం సంతోషంగా ఉందని ఆయన ఆధ్వర్యంలో స్మశాన వాటికలకు అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని సదర్ సంఘం సభ్యులతోసమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తెలిపారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి కులాల సంఘం అధ్యక్షులు, చింతల రమేష్, అశోక్ యాదవ్, రాజు గౌడ్, అన్నారం మోహన్ రెడ్డి, భూమేష్, కురుప మహేందర్, శ్రీ కొండ నారాయణ, బెజ్జని సుదర్శన్, మన కంటి శ్రీనివాస్,నర్సల్లా మహేష్, సాయికుమార్, గుమ్మల వారి రవి, కూటాడి అంజయ్య, కపిల ప్రభాకర్, మౌరపు సంజీవ్, అర్జున్ రావు, వడ్డే సుదర్శన్, రాజు, నరేష్, సంతోష్, చేవెళ్ల రాజు, పుల్లూరి సతీష్, రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, మల్లేష్ మోహన్, పైడి రామ్ రెడ్డి, మారుతి, ఉన్నారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యం...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 03 (అఖండ భూమి న్యూస్):** ఆడబిడ్డల సంతోషమే ప్రభుత్వ లక్ష్యం. మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఇల్లు లేని నిరుపేద ఆడ బిడ్డల సంతోషమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్ అన్నారు. ఆదివారం నాడు దోమకొండ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన పెద్ది రశ్మిత. సిరిమల్లి సులోచన రవీందర్. రావులపల్లి విజయలక్ష్మి యాదగిరి గౌడ్ ల గృహప్రవేశాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన ముగ్గురు లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేయలందరికి ఇల్లు నిర్మించేందుకుగాను ఐదు లక్షల రూపాయలను మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దశలవారీగా ప్రతి ఒక్కరికి ఇల్లు లేని వారందరికీ ఇల్లు ఇప్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ బాధ్యత తీసుకున్నట్లు తిరుమల్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి. ఆశ బోయిన శ్రీనివాస్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు. కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి శంకర్ రెడ్డి. నల్ల శ్రీనివాస్. సుధాకర్ యాదవ్. బత్తిని సిద్ధ రాములు. అబ్ర బోయిన రాజేందర్. రమేష్. బాలరాజ్. షమీ. తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దోమకొండ మండల పార్టీ అధ్యక్షుడిగా ఆశబోయిన శ్రీనివాస్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 03 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ముత్యంపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆశ బోయిన శ్రీనివాస్ ను ఆదివారం ప్రకటించారు. ఆయన విద్యార్థి దశ నుండి రాజకీయాలపై మక్కువతో కాంగ్రెస్ పార్టీలో . ఒక సామాన్య కార్యకర్తగా రాజకీయ అర గంట్రం చేసి ఇటీవలే తన భార్యను ముత్యంపేట సర్పంచ్ గా విజయం సాధించే విధంగా కృషి చేశారు. ఆయన పట్టుదల, కాంగ్రెస్ పార్టీని వీడకుండా కష్ట కాలంలో సైతం పార్టీలోనే పనిచేస్తూ బేష్ అనిపించుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో నిరంతర శ్రమ ను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవలే జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ప్రకటించగా చురుకైన నాయకత్వం గుర్తించిన ఆయనను మండల కాంగ్రెస్ పార్టీ మండలంలో మరింత పటిష్టం చేయడానికి మండల కాంగ్రెస్ పార్టీ దోమకొండ అధ్యక్షుడిగా నియమించారు. ఆయన అధిష్టానం కు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తో పాటు తమ రాజకీయ గురువు మహమ్మద్ అలీ షబ్బీర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వడం పై షబ్బీర్ గారికి కృతజ్ఞతలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 03 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి డిసి వర్గానికి చెందిన ఆశ బోయిన శ్రీనివాస్ కి ఇవ్వడంపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ కు దోమకొండ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అబ్రబోయిన రాజేందర్ ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు కార్పొరేషన్ లలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ అధిక ప్రాధాన్యత ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ కి బీసీ సంక్షేమ సంఘం తరఫున, కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దోమకొండ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో సీనియర్ కార్యకర్తలుగా తమ అంత కృషి అందిస్తామని తెలిపారు.

## గంజాయి అమ్ముతున్నా ఇద్దరికి రిమాండ్




**బెల్లంపల్లి మే 03(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బట్వాన్ పల్లి గ్రామంలో శనివారం దాగం రోహిత్ అను వ్యక్తి తన ఇంట్లో అక్రమంగా గంజాయి కలిగి ఉన్నాడని వచ్చిన పక్క సమాచారం మేరకు త్రి టౌన్ ఎస్ ఐ రామకృష్ణ తన సిబ్బందితో బట్వాన్ పల్లి గ్రామానికి వెళ్లి ఆ వ్యక్తి ఇంటిని సోద చేయగా అతని ఇంటిలో ఎండు గంజాయి దొరికినదని,గంజాయి ఎక్కడిదని అడుగగా అతను ఇట్టి గంజాయిని మహారాష్ట్ర నుండి తక్కువ ధరకు తీసుకువచ్చి తన స్నేహితుడు అయిన జుమ్మిడి రాజశేఖర్ తో కలిసి చిన్న చిన్న ప్యాకెట్స్ తయారుచేసి చుట్టుపక్కల గంజాయి తాగే వారికి అమ్ముతామని వెల్లడించాడు.రాజశేఖర్ ఇంటిలో కూడా ఎండు గంజాయి ఉన్నదని చెప్పగా,రాజశేఖర్ ఇంటిలో కూడా సోదలు నిర్వహించగా అతని ఇంటిలో కూడా గంజాయి,ఎండు గంజాయి దొరికిశీదన్నారు. తర్వాత రాజశేఖర్ ఉంటున్న ఇంటి చుట్టుప్రక్కల వెతకగా అతని ఇంటివెనుక పెరడులో రెండు గంజాయి మొక్కలు కనిపించాయయి గంజాయి మొక్కల గురించి అతడిని ప్రశ్నించగా మహారాష్ట్ర నుండి ఎండు గంజాయి తీసుకురావడం ఎందుకని ఇక్కడే గంజాయి మొక్కలు నాటితే ఇంకా ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చని గంజాయి విత్తనాలు నాటి మొక్కలు పెంచుతున్నామని చెప్పారు.వెంటనే వారి ఇద్దరి నుండి 690 గ్రాములు ఎండు గంజాయి అలాగే రెండు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని వారి ఇద్దరిపై నిషేదిత మారకద్రవ్యాల నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసి, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ వారిని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు.ఎవరైనా నిషేదిత మత్తు పదార్థాలు కల్గియున్న,అమ్మినా,రవాణా చేసినా,గంజాయి మొక్కలు పెంచినా, మత్తు పదార్థాలు సేవించినా చట్ట ప్రకారం నేరం కావున,కేసు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడుతయాని త్రి టౌన్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు...

## చెన్నాయపాలెంలోనూతన ఆలయం నిర్మాణానికి భూమి పూజ





**మాచవరం మే 03 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని చెన్నాయపాలెంగ్రామంలో ఆదివారం రోజు న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి నూతన దేవాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమము ఘనంగా గ్రామ పౌరోహితులు జానపాటి సీతారామశర్మ నిర్వహించారు .ముందుగా గణపతి పూజ పుణ్యావాచణం అభిషేకం పంచగవ్యప్రాసన నవగ్రహ మండపపూజ గర్తన్యాసం రాతిశంఖు కి ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి లో స్థాపన చేసారు .ఆలయం సుమారు 50 లక్షలతో గ్రామ ప్రజలు మరియు గ్రామ వెలుపన ఉన్న గ్రామస్తుల దాతల సహాయ సహకారంతో నిర్మాణం చేపడతామని ఆలయం కమిటీ సభ్యులుతెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు నవధాన్యలు చల్లి అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు

## వందేళ్ల రామాలయం పునఃప్రతిష్ట మహోత్సవం - వేలాదిగా తరలివచ్చిన భక్తులు

3,000 మందికి మహా అన్న సమారాధన





**కాకినాడ జిల్లా, జగ్గంపేట, మే 03 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో ముత్యాలమ్మ చెరువు వద్ద, సత్యసాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్న వంద సంవత్సరాలకు పైబడిన పురాతన శ్రీ రామాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈరోజు ఉదయం 7:16 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నూతన విగ్రహ ప్రతిష్ట కనుల పండుగగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నూతన ఆలయ ప్రాంగణంలో సుమారు 3,000 మంది భక్తులకు మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు మే 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఘనంగా జరిగాయి. గణపతి పూజ, పుణ్యాహవాచనం, పరిషత్ ప్రార్థన, హోమం, ధన్వంతరి హోమం వంటి విశేష పూజా కార్యక్రమాలతో పాటు నూతన విగ్రహాలకు పుష్పాదివాసం, ఫలాదివాసం, హిరణ్యాధివాసం, నీరాజనం, మంత్రపుష్పాలు, చతుర్వేద సస్తి దర్బారు సేవ, నిత్యబలిహరణ కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా దీక్షాధారణ, పండిత సత్కారంతో మహోత్సవాన్ని ముగించారు. ఈ కార్యక్రమం గ్రామస్తుల ఐక్యతకు, భక్తి భావానికి నిదర్శనంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## సైబర్ నేరాలు,శక్తి యాప్ పట్ల అప్రమత్తం గా ఉండాలి

కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు







**కొయ్యూరు, అల్లూరి జిల్లా మే 03 (అఖండ భూమి న్యూస్):** మహిళా పట్ల చోటుచేసుకుంటున్న అఘాత్యాలు, నేరాల నివారణకు ప్రభుత్వం అమలు చేసే శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత గంజాయి వంటి మారక ద్రవ్యాల జోలికి పోవద్దనీ భవిష్యత్ లో ఎదుర్కొనే పరిణామాలపై గిరిజనులకు పోలీసులు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ మేరకు కొయ్యూరు వారపు సంతలో సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు, ఎస్ ఐ శ్రీనివాస్ లు ఇక్కడ కు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులతో సమావేశం అయ్యారు. ప్రస్తుత కాలంలో గ్రామాల్లో సైతం మహిళల పట్ల పెచ్చుపెరిగిపోతున్న అఘాత్యాలు, పట్ల, సైబర్ నేరాలఅప్రమత్తత మహిళల భద్రతకు చేపట్టే చట్టాలపై వివరంగా గిరిజన యూత్ కు, ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న శక్తి యాప్ పై, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, గంజాయి వంటి మారక ద్రవ్యాల జోలికి పోవద్దనీ భవిష్యత్ లో ఎదుర్కొనే పరిణామాలపై గిరిజనులకు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ ఐ శ్రీనివాస్ లు తెలియజేశారు. అక్రమంగా గంజాయి రవాణా కు పాల్పడితే శిక్ష విధించిన వారి పరిస్థితి పై వారేదుకొంటున్న కేసులపై తెలిపారు. గంజాయి వంటి వాటిని తరలిస్తే సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ అవగాహన సమావేశం లో ఎస్ ఐ శ్రీనివాస్ , పలువురు ఏపీఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి: ధనలక్ష్మి




**రంపచోడవరం, మే 03 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, రంపచోడవరం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ కమిటీలను మరింత చురుకుగా తీర్చిదిద్దాలని సూచించారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు గుల్ల ఏడుకొండలు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల పనితీరును మరింత మెరుగుపరచాలని సూచిస్తూ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, గ్రామ స్థాయి కార్యక్రమాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిలిజ విద్యార్థుల కు. నగదు ప్రోత్సాహక బహుమతులు : ఇటికింటి మహేష్



**ధర్మవరం ( ఎబి నెట్వర్క్ ) మే 03 (అఖండ భూమి న్యూస్):** సత్యసాయి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివి 450 పైగా మార్కులు సాధించిన బలిజ విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక అభినందన సభలు ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటే లక్ష్యంగా ముందుకు...కాపునాడు ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివి 10తరగతి పరీక్షలో ఉత్తీర్ణులై 450 పైబడి మార్కులు సాధించిన బలిజ విద్యార్థినీ విద్యార్థులకు కాపునాడు ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రశంసా జ్ఞాపికను ప్రతి నియోజక వర్గంలో సభ ఏర్పాటు చేసి అందించదలిచాము. కావున 450పైబడి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తీర్ణత సాధించిన బలిజ విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన మార్కుల కార్డు, 2ఫోటోలు ఈ క్రింది ఫోన్ నంబర్లకు సంప్రదించి పంపగలరు.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ లుఇటికింటి మహేష్లికాపునాడు అధ్యక్షులు శ్రీ సత్యసాయి జిల్లా ఫోన్ నెంబర్:- 9490096116

గోపినాథ్:-ఫోన్ నెంబర్:-లి8971337528

ూ= మహేష్ కుమార్లి: ఫోన్ నెంబర్:-9177270833

# నిశ్చితార్థ మహోత్సవంలో పాల్గొన్న : డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ మే 03 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు పట్టణంలో ఆదివారం సందడి నెలకొంది..పట్టణంలోని టి.సి.ఎస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రముఖ నాయకులు, ఆత్మీయ సోదరులు చిట్టిపోలు బిక్షమయ్య కుమారుడి నిశ్చితార్థ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది..ఈ వేడుకకు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు(డిసిసి)పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు..బిక్షమయ్య కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించిన ఆయన, వివాహ వేడుకకు సంబంధించిన విశేషాలను అడిగి తెలుసుకున్నారు..వేడుకకు విచ్చేసిన పలువురు నాయకులు, కార్యకర్తలతో కైలాష్ నేత ఆత్మీయంగా మాట్లాడి, స్థానిక పరిస్థితులపై చర్చించారు..ఈ కార్యక్రమంలో పున్న కైలాష్ నేత వెంట కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ విభాగాల నాయకులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు..ఈ వేడుక చండూరు పట్టణంలో రాజకీయ మరియు సామాజిక వర్గాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది...

# బెల్లంపల్లి షేంషేర్ నగర్ లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో(యూపీ హెచ్సి)లో వైద్యుల్ని నియమించాలి

వారంలో ఒక్కరోజైనా జిల్లా అధికారులు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పర్యవేక్షించాలి

ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి వెంకటేష్ డిమాండ్




**బెల్లంపల్లి మే 03(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలోని ఎంసీపీఐయు పార్టీ కార్యాలయంలో ఎంసిపిఐ యూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ..షంషేర్ నగర్ లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లేక డాక్టర్ ఉన్నా కూడా ఒకరే ఉండటం వల్ల ఉన్న ఒక్క డాక్టరును క్యాంపులకు పంపిస్తున్నారని అక్కడ ఉన్న సిబ్బంది రోగులకు చెప్పేసరికి మరి ఇక్కడ డాక్టర్ లేకుంటే మాలాంటి బీదవారీ పరిస్థితి ఏంటి అని ప్రజలు వాపోతున్నారన్నారు. చుట్టుపక్కల,చిన్న బుధ,రాళ్ల పేట, ఇందిరా నగర్,షంషేర్ నగర్ బస్తీలే కాకుండా బెల్లంపల్లి లోని పలువార్డుల ప్రజలు అక్కడికి వెళ్తా ఉంటారు.ఏదైనా జ్వరం కానీ ఇతర రోగం కానీ వచ్చి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లేసరికి డాక్టర్ లేకపోయేసరికి పరుగో పరుగు అని బెల్లంపల్లిలో ఉన్న కెమికల్ ఏరియా హాస్పిటల్ కి వెళ్లలేని తప్పనిసరి పరిస్థితి అవుతుందన్నారు.అందువల్ల సంబంధిత జిల్లా కలెక్టర్,బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి స్పందించి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు డాక్టర్లను అందుబాటులో ఉంచే విధంగా చూడగలరని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు...

# రాజమహేంద్రవరం, 3 టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం








**తూర్పుగోదావరి జిల్లా; మే 03 (అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రవరం ఎస్పీ గారి ఆదేశాల మేరకు, త్రీటౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ వి.అప్పారావు గారు ఆధ్వర్యంలో కాతేరు గ్రామంలో సచివాలయం వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్, మహిళా సంరక్షణ, సైబర్ క్రైమ్, హెల్మెట్ ధరించడం వలన కలిగే లాభాలు, ఎల్ హెచ్ ఎం ఎస్, తదితర అంశాలపై ప్రజలకు మరియు మహిళలకు అవగాహన కల్పించారు. ఎండాకాలం నేపథ్యంలో రాత్రి వేళల్లో దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తోందని అధికారులు తెలిపారు.

# యర్రగొండపాలెంలో కార్డెన్ సెర్చ్





**ఎర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ ) మే 03 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో ఆదివారం నాడు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కస్తూర్బా స్కూల్ సమీపంలోని భవాని నగర్లో కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రతి ఇంటిలో సోదాలు నిర్వహించి సరైన పత్రాలు లేని ఏడు ద్విచక్ర వాహనాలను,ఒక ఆటోను స్వాధీనపరుచుకున్నారు.ఈ సందర్భంగా సిఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల దృష్ట్యా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఎవరైనా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పట్టణంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసువారికి సమాచారం ఇవ్వాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ దేవకుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చేబ్రోలు రథ ప్రమాద బాధిత కుటుంబానికి పరామర్శ

తక్షణ న్యాయం కోరిన యాదవ సంఘ నాయకులు

**మే 03 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం,గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో శ్రీరామనవమి రథోత్సవం సందర్భంగా జరిగిన దురదృష్టకర రథ ప్రమాదంలో మృతి చెందిన దుక్కా వెంకటేష్ కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్,స్థానిక నాయకురాలు డా. అనూష యాదవ్,ఇతర నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా నాయకులు బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి,వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ప్రమాదం జరిగి నెల రోజులు గడిచినా ఇప్పటివరకు ప్రభుత్వం,దేవాదాయ శాఖ,రెవెన్యూ శాఖల నుండి ఎటువంటి స్పష్టమైన నష్టపరిహారం గానీ,ఉపాధి భరోసా గానీ అందకపోవడంపై నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.పరామర్శ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గతంలో విశాఖపట్నం,అనకాపల్లి ప్రాంతాల్లో జరిగిన పారిశ్రామిక



ప్రమాదాల సందర్భాల్లో బాధిత కుటుంబాలకు కోటి రూపాయల వరకు ఎక్స్‌గ్రేషియా అందించిన విషయాన్ని గుర్తు చేస్తూ,అదే తరహాలో ఈ ఘటనలో కూడా తక్షణ నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.డా అనూష యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ అంశంపై నిర్లక్ష్యం కొనసాగితే తదుపరి దశలో ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని,అవసరమైతే న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈ ఘటనపై స్థానికంగా తగిన స్థాయిలో స్పందన లేకపోవడం,అలాగే విషయాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో జాప్యం జరగడంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి వెంటనే తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో మృతుడు వెంకటేష్ తండ్రి దుక్కా శ్రీను, మాజీ ఎంపీటీసీ సింగంపల్లి రాంబాబు,నాగేశ్వరరావు,నమ్మి అప్పారావు,పీతల శ్రీను,కుక్క శ్రీను,దుర్గా మణికంఠ,తుపాటి దుర్గ,ఉప్పల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగొండపాలెం 132 కేవీ సబ్-స్టేషన్‌లో మరమ్మతులు

మూడు రోజుల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం.



**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్) మే 03 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెంలోని 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.వివరాల మేరకు మే 4వ తేదీ (సోమవారం) నుండి మే 6వ తేదీ (బుధవారం)వరకు మూడు రోజుల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.ఈ మూడు రోజుల పాటు విద్యుత్ పనుల దృష్ట్యా ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు మరియు త్రిపురాంతకం మండలాల్లోని విద్యుత్ వినియోగదారులు, గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.రైతులకు ప్రత్యేక సూచనలిస్తూ ఈ మూడు మండలాల్లోని వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులకు అందించే 9 గంటల త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.సర్దుబాటు పద్ధతిలో రైతులకు నిరంతరాయంగా విద్యుత్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విద్యుత్ శాఖ అధికారులు స్పష్టం చేశారు.సంబంధిత మండలాల ప్రజలు మరియు రైతులు ఈ మార్పులను గమనించి అధికారులకు సహకరించవలసిందిగా కోరారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు





**బెల్లంపల్లి మే 03(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ మున్సిపాలిటీ 23వ వార్డ్ లోని చౌడేశ్వరి చౌరస్తా వద్ద ఆదివారం రాపల్లి నిశాంత్ ఆధ్వర్యంలో వారి తాత జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభించారు.ఇట్టి ప్రారంబానికి ముఖ్య అతిధిగా బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ బాబు హాజరయ్యారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ..వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు.ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసిన రాపల్లి నిశాంత్ సేవా నిరతిని వారిని వారు అభినందించారు.అవసరమైన చోట్ల ప్రజల సౌకర్యర్థం చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సేవా నిరతితో అందరు ముందుకు రావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో 23వ వార్డ్ కౌన్సిలర్ జంగం కల్పన-గౌస్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంకటి శ్రీనివాస్,వార్డ్ ప్రజలు,నిశాంత్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు...

# ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నీరుగార్చొద్దు...!

నల్లగొండలో ఉవ్వెత్తున ఎగిసిన విద్యార్థి లోకం

తేనెపూసిన కత్తిలాంటి జీవోతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

నల్ల మధు యాదవ్ బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు

సాగర్ల కరుణాకర్ యాదవ్ బీసీ విద్యార్థి సంఘం యూనివర్సిటీ అధ్యక్షులు




**నల్లగొండ జిల్లా ప్రతినిధి మే 03 (అఖండ భూమి న్యూస్):** పేదవిద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకువస్తే, 2026లో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసేందుకు జీఓ నెంబర్ 7ను తీసుకొచ్చిందని యూనివర్సిటీ అధ్యక్షులు సాగర్ల కరుణాకర్ యాదవ్ మరియు నల్ల మధు యాదవ్ నల్గొండ జిల్లా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు..ఆదివారం ఆ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ముందు ఫీజురీయింబర్స్మెంట్ స్కీమ్ను నీరుగారిచే జీఓ నెంబర్ 7 ప్రతులను దహనం చేశారు..ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను నాలుగేండ్లుగా ప్రభుత్వాలు విడుదల చేయకపోవడంతో కొన్ని కళాశాల యజమాన్యాలు హైకోర్టుకు వెళ్లార న్నరు..రాష్ట్ర ప్రభుత్వం తరపున విద్యార్థుల పక్షాన బలమైన వాదనలు వినిపించాల్సిన ప్రభుత్వం ఫీజురీయింబర్స్మెంట్ స్కీమ్ను దశలవారీగా రద్దు చేసే కుట్రలో భాగంగానే కోర్టుకు సరైన వాదనలు వినిపించలేదని ఆరోపించారు..దీంతో విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసుకోవచ్చుని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందన్నారు,ఫీజురీయింబ్స్మెంట్ స్కామ్ను యథావిధిగా కొనసాగిస్తామని హైకోర్టుకు నివేదించాల్సిన ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా యజమాన్యాల ఖాతాలకు కాకుండా విద్యార్థుల ఖాతాలకే ఫీజుల నిధులు చెల్లిస్తామని తేనె బూసిన కత్తిలా జీవో నెంబర్ 7ను విడుదల చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో గురు చరణ్ మహేష్,తరుణ్ విగ్నేష్ రవి మనోజ్ తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా నూతన గృహప్రవేశం...!

హాజరైన నల్లగొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత

నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన నల్లగొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత





**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ మహబూబ్ నగర్ న్యూస్ మే 03 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ పట్టణంలో నిర్వహించిన ఒక నూతన గృహప్రవేశ కార్యక్రమం రాజకీయ, వ్యాపార ప్రముఖుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. గౌహతిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కామాఖ్య దేవాలయం సమీపంలో ప్రముఖ రెస్టారెంట్ యజమానిగా రాణిస్తున్న హర్ష వర్ధన్ మహబూబ్‌నగర్‌లో నిర్మించుకున్న తన నూతన గృహ ప్రవేశ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు..ముఖ్య అతిథిగా పున్న కైలాష్ నేత ఈ వేడుకకు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహంలో అడుగుపెట్టిన హర్ష వర్ధన్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టపడి పైకి వచ్చి, ఇతర రాష్ట్రాల్లో వ్యాపారవేత్తగా గుర్తింపు తెచ్చుకున్న హర్ష వర్ధన్, తన సొంత ప్రాంతంలో గృహాన్ని నిర్మించుకోవడం అభినందనీయమని కొనియాడారు..పాల్గొన్న ప్రముఖులు మరియు నాయకులు ఈ కార్యక్రమంలో పున్న కైలాష్ నేతతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు, వివిధ జిల్లాల కాంగ్రెస్ నాయకులు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు..కార్యక్రమం అనంతరం అతిథులకు విందు ఏర్పాటు చేశారు..ఈ వేడుకలో పాల్గొన్న నాయకులు మరియు కార్యకర్తలు హర్ష వర్ధన్ కుటుంబంతో ఫోటోలు దిగి సందడి చేశారు...

# పురపాలక శాఖ మార్గదర్శకాలకు తూట్లు..?

-గత నెల సాధారణ నిర్వహించని చైర్ పర్సన్-అధికారులు..?

-ప్రశ్నించని కౌన్సిల్ సభ్యులు..?

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 03 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ప్రతి నెల మున్సిపల్ చైర్మన్, కమిషనర్ కౌన్సిలర్లతో సాధారణ సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులు, పన్నులు, ప్రజల సమస్యలపై చర్చించి పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, వార్షిక బడ్జెట్ ఆమోదం, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుద్ధ్య సమస్యలపై కౌన్సిల్ సభ్యులతో చర్చించి ఆమోదించిన అంశాలను 24 గంటల్లో చైర్మన్ తో మినిట్స్ పై కమిషనర్ సంతకం చేయించి దీని ప్రతిని మూడు రోజుల్లోగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పురపాలక శాఖ రీజినల్ డైరెక్టర్ కు పంపించాలని పురపాలక శాఖ మార్గదర్శకాలు ఉన్నాయి. దీంతోపాటు మినిట్స్ ను పురపాలక




సంఘం నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచడంతోపాటు సి డి ఎం ఏ కార్యాలయంలో అందజేయాలని మున్సిపల్ కమిషనర్లకు పురపాలక శాఖ మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రతి నెల చివరి వారంలో సాధారణ సమావేశాన్ని నిర్వహించాలని పురపాలక శాఖ స్పష్టమైన ఆదేశాలు ఉన్న ఆర్మూర్ పురపాలక సంఘం చైర్మన్-అధికారులు పురపాలక శాఖ మార్గదర్శకాలకు తూట్లు పొడుస్తున్నారు. గత నెల లో సాధారణ సమావేశం జరగకున్న కౌన్సిలర్ల జీతభత్యాల పెంపు, సమావేశం హాల్ మరమ్మత్తులు, ప్రజా పాలన మొదటి విడత ఖర్చుల అంశాలపై కౌన్సిలర్లతో సంతకాలు తీసుకున్నట్లు ఆలస్యంగా తెలిసింది. మరి కొంతమంది కౌన్సిలర్లు సంతకాలు పెట్టలేదని స్వయంగా వారే అంటున్నారు. సాధారణ సమావేశం జరిగినట్లు మినిట్స్ లో సంతకం చేయాలని కమిషనర్ ఉమామహేశ్వరరావు పై కొందరు ప్రజా ప్రతినిధులు ఒత్తిడి తీసుకు వచ్చినట్లు..? దీనికి కమిషనర్ ససేమిరా అన్నట్లు సమాచారం. ఈ విషయంపై ప్రజా ప్రతినిధులు, కమిషనర్ మధ్య మాటలు జరిగినట్లు తెలిసింది..? సాధారణ సమావేశం జరగకున్న జరిగినట్లు కమిషనర్ పై ప్రజా ప్రతినిధులు ఎందుకు బలవంత పెట్టారు తెలియవలసి ఉంది..?

# కాత్రావులపల్లికి స్వచ్ఛ జలసిరి

బావవరం పంపింగ్ స్కీం ద్వారా ఫిల్టర్ వాటర్

2.5 లక్షల లీటర్ల సంపుకు శంకుస్థాపన

**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 03 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గంలో త్రాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది. జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ సమకూర్చిన నిధులతో, లికాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ చొరవతో కాత్రావులపల్లి గ్రామ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. అని గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కాత్రావులపల్లి గ్రామ పెద్దలతో కలిసి బావవరం పంపింగ్ స్కీం ద్వారా సీతానగరం నుండి కాత్రావులపల్లి గ్రామం వరకు ఫిల్టర్ నీటిని అందించే బృహత్తర పథకంలో భాగంగా, కాత్రావులపల్లి గ్రామంలో 2,50,000 లీటర్ల సామర్థ్యం గల నీటి



సంపు నిర్మాణానికి శంకుస్థాపన అత్యంత వైభవంగా జరిగింది. ఈ సంపు ద్వారా గ్రామంలో ప్రతి ఇంటికీ సురక్షిత త్రాగునీరు అందుతుందని తద్వారా ప్రజలు అనారోగ్యా బారిన పడకుండా ఉంటారని నాగేశ్వరావు అన్నారు. "గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది. కాత్రావులపల్లి ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ఎమ్మెల్యే నెహ్రూ ఆదేశాలతో వేగంగా పూర్తి చేస్తాం" అని ముసిరెడ్డి నాగేశ్వరావు అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు గారు, సుంకర సీతారామయ్య, కంటే రామారావు, చిన్నాల తాతబ్బాయి, బిక్కిన బాబి, రాయుడు శ్రీను, రాయుడు శివప్రసాద్, నేతి వెంకటరాయుడు, పప్పు గణేష్, మొండి వరాలబాబు, మింగి చంద్రరావు, పోలినాటి ధర్మానంద కుమారి శాస్త్రి, గుండుబిల్లి సుజాత, ధమర్సింగ్ మధు, కాకరపల్లి కామేశ్వరావు, సుంకర శ్రీను, లంక సత్తిరాజు, కానేటి ప్రసాద్, జ్యోతుల రామకృష్ణ, షేక్ మొగలవలి తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతీయ పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

# వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!





ప్రస్తుత పోటీ ప్రపంచంలో పనిభారం, ఒత్తిడి నుంచి కాస్తా ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవాలు అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.

భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట. భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం



నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట.

సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.

వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి



పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.

విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం. విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.

# మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!

గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?


### గుండెల్లో మంట అంటే ఏమిటి?

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూం×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

### ప్రారంభ లక్షణాలు ఏమిటి?

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.

### లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?




ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

### గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

## బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

# ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

### 9 రోజుల తర్వాత మరణిస్తుందా?

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

### బొద్దింకలపై ప్రయోగం:

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.

### బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

### శ్వాస లేకుండా 40 నిమిషాలు

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

## శాసనసభ్యులు తాటిపర్తిని భేటీ అయిన లాయర్ అశోక్ నాయక్



**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్) మే 03 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం కోర్ట్ లో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న పాలుట్లకు చెందిన నేనావత్ అశోక్ నాయక్ ఆదివారం నాడు యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ను పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

## గొలుగొండలో 'సన్ వాటర్ పార్క్' ప్రారంభం: సందడి చేసిన చింతకాయల రాజేష్

-గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక వినోద సౌకర్యాలు రావడం హర్షణీయం

-ప్రముఖ నేతలు, స్థానిక ప్రజల సమక్షంలో ఘనంగా ప్రారంభోత్సవం





**గొలుగొండ మే 03 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ 'సన్ వాటర్ పార్క్' ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు, నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కత్తిరించి ఈ వాటర్ పార్క్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేష్ మాట్లాడుతూ, గొలుగొండ వంటి గ్రామీణ ప్రాంతాల్లో నగరాలకు ధీటుగా ఇటువంటి ఆధునిక వినోద సౌకర్యాలు అందుబాటులోకి రావడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ముఖ్యంగా ఎండలు మండిపోతున్న ఈ వేసవి కాలంలో స్థానిక ప్రజలకు, పిల్లలకు ఈ వాటర్ పార్క్ ఒక చక్కని ఆహ్లాదాన్ని, వినోదాన్ని అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానికులకు దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే నాణ్యమైన వినోదం దొరుకుతుందని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో చోడవరం కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ చిటికెల సాంబమూర్తి, గొలుగొండ మాజీ సర్పంచ్ పారెపల్లి నాగేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానికంగా ఇటువంటి పెట్టుబడులు రావడం వల్ల ఉపాధితో పాటు ప్రాంతాభివృద్ధికి తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. వాటర్ పార్క్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఈ సంస్థ విజయవంతంగా నడవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

## ఘనంగా గంగమ్మ తల్లి తిరునాళ్ల మహిళలు జలాభిషేకం



**మాచవరం మే 03 (అఖండ భూమి న్యూస్):** పిడుగురాళ్ల పట్నంలోని శ్రీ గంగమ్మ తల్లి తిరుణాల జాతర సందర్భంగా ఆదివారం ఉదయం పిడుగురాళ్ల పట్టణంలోని జానపాడు రోడ్డులో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద నుంచి దాదాపు 1000 మందికి పైగా బిందెలతో మహిళలు ర్యాలీగా గంగమ్మ తల్లి దేవాలయాన్ని చేరుకున్నారు. అత్యంత వైభవంగా మేళ తాళాలతో మహిళలు మహిళా భక్తులు 1500 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దేవస్థానాన్ని చేరుకొని అమ్మవారికి ఆ బిందెలతో జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ కమిటీ అధ్యక్షుడు కొక్కెర కొండలు మరియు దేవాలయ కమిటీ తిరునాళ్ల కమిటీ వారు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను నాగుల గుడి పూజారి శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది అలాగే ఆదివారం రాత్రి ఉదయం దేవాలయ ప్రాంగణంలో మహిళలు కుంకుమ పూజా కార్యక్రమాలు అభిషేక కార్యక్రమాలు హోమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అల్పాహారాన్ని అందజేసిన కమిటీ వారు.

## కొత్తమల్లంపేటలో నేటి నుండి మూడు రోజుల పాటు వైభవంగా శ్రీరామ మందిర విగ్రహ, కలశ ప్రతిష్ఠా మహోత్సవాల

-ముఖ్య అతిథిగా విచ్చేయనున్న స్పీకర్ అయ్యన్న


-భక్తుల కోసం భారీగా అన్నసమారాధన ఏర్పాట్లు





**గొలుగొండ మే 03 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కొత్తమల్లంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిర శిలా విగ్రహ సహిత పసిడి కలశ ప్రతిష్ఠా మహోత్సవాలు నేటి నుండి మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 6వ తేదీ బుధవారం ఉదయం 07:02 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వార్ల శిలా విగ్రహాలను మరియు గోపుర పసిడి కలశాన్ని ప్రతిష్ఠించనున్నట్లు దైవజ్ఞులు, గ్రామ పెద్దలు నిర్ణయించారు. అత్యంత భక్తిశ్రద్ధల మధ్య శాస్త్రోక్తంగా జరిగే ఈ కార్యక్రమంలో ఎపి శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, చింతకాయల పద్మావతి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ పవిత్ర ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తులందరికీ భారీ స్థాయిలో అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు ఈ ప్రాంతంలోని భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పురజనులు కోరుతున్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి భక్తులు, పెద్దలు అందరూ సహకరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## మాచవరంలో ఈదురు గాలులతో కూడిన వర్షం




**మాచవరం మే 03 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో ఆదివారం రాత్రి గంటల పాటు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. ముందుగా ఈదురుగాలులతో ప్రారంభమైన వర్షం రానుగాను ఉరుములు మెరుపులతో భారీగా కురిసింది వర్షం భారీగా కోరడంతో విద్యుత్ అధికారులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు దీంతో గంటలపాటు అంధకార్లలో గ్రామాలు నిలిచాయి. గత పది రోజులుగా మాచవరం మరియు పరిసర ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయి ప్రజలు ఒక్క పూసతో అల్లాడుతున్న సమయంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి వర్షం పడటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే ఎండ వేడిమి కి బోరు బావుల్లో నీటి సాంద్రత కూడా తగ్గి తక్కువగా నీళ్లు వస్తున్నాయని ప్రజలు అంటున్నారు

అఖండ భూమి

సోమవారం 04- 05 - 2026

### బ్యాంకు కస్టమర్లకు శుభవార్త.. ఇక కిరాణ షాపుల్లోనూ

# బ్యాంకు అకౌంట్ కేవైసీ.. ఆర్బీఐ కీలక నిర్ణయం..!




బ్యాంకింగ్ కరస్పాండెంట్లు అంటే బ్యాంకు తన ఏజెంట్లుగా నియమించుకునే వ్యక్తులు లేదా సంస్థలు. ఈ వ్యక్తులు బ్యాంకు శాఖలు లేని లేదా చాలా తక్కువ బ్యాంకు శాఖలు లేని ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను అందిస్తారు. ఉదాహరణకు, మీ.. బ్యాంక్ ఖాతాల కేవైసీ అప్‌డేట్‌కు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక పెద్ద అడుగు వేసింది. ఇప్పుడు మీ కేవైసీ అప్‌డేట్ చేసుకోవడం మరింత సులభతరం అయింది. ఆర్బీఐ జూన్ 12, 2025న ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిలో కేవైసీ అప్‌డేట్ రెండు విధానాలను మార్చింది. మొదట ఇప్పుడు బ్యాంకింగ్ కరస్పాండెంట్లు అంటే మీ ప్రాంతంలోని కిరాణా దుకాణం యజమాని వంటి బ్యాంకు ఏజెంట్లు లేదా వంటి సంస్థలు కూడా కేవైసీని అప్‌డేట్ చేస్తాయి. అక్కడికి వెళ్లి మీరు ఈ పనిని పూర్తి చేసుకోవచ్చు. రెండవది బ్యాంకులు ఇప్పుడు కేవైసీ అప్‌డేట్ కోసం కనీసం మూడుసార్లు కస్టమర్లకు ముందుగానే తెలియజేయాలి. అందులో ఒకసారి లేఖ ద్వారా కూడా ఉంటుంది. కేవైసీ అప్‌డేట్ పొందడంలో సమస్యలను ఎదుర్కొనే వారికి ముఖ్యంగా గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో నివసించే వారికి ఈ మార్పు పెద్ద ఉపశమనం కలిగిస్తుంది.

**బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఎవరు?**

బ్యాంకింగ్ కరస్పాండెంట్లు అంటే బ్యాంకు తన ఏజెంట్లుగా నియమించుకునే వ్యక్తులు లేదా సంస్థలు. ఈ వ్యక్తులు బ్యాంకు శాఖలు లేని లేదా చాలా తక్కువ బ్యాంకు శాఖలు లేని ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను అందిస్తారు. ఉదాహరణకు, మీ వీధిలోని కిరాణా దుకాణం యజమాని, స్వయం సహాయక బృందం మైక్రో ఫైనాన్స్ సంస్థ లేదా ఇతర పౌర సమాజ సంస్థ కూడా బ్యాంకు నుండి అనుమతి పొందినట్లయితే బ్యాంకింగ్ కరస్పాండెంట్లు కావచ్చు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం, బిజినెస్ కరస్పాండెంట్ అనేది బ్యాంకు శాఖ విస్తరించిన విభాగం. ఇది బ్యాంకింగ్ సౌకర్యాలు తక్కువగా ఉన్న ప్రాంతాలలో బ్యాంకింగ్, ఆర్థిక సేవలను అందిస్తుంది. అంటే ఇప్పుడు మీరు మీ ప్రాంతంలోని కిరాణా దుకాణదారుడి నుండి మీ కేవైసీని అప్‌డే చేసుకోవచ్చు.

**కేవైసీ అప్‌డేషన్‌లో ఆర్బీఐ ఏం మార్చింది?**

కేవైసీ అప్‌డేటింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి రిజర్వ్ బ్యాంకు రెండు ప్రధాన మార్పులను చేసింది. బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఇప్పుడు ని అప్‌డేట్ చేస్తారు. ఇప్పుడు మీ వివరాలలో ఏదైనా మార్పు చేయవలసి ఉంటే, మీరు బ్యాంకు అధీకృత బ్యాంకింగ్ కరస్పాండెంట్లు (బీసీ) ద్వారా స్వీయ-ప్రకటనను ఇవ్వవచ్చు. ఈ స్వీయ-ప్రకటన ఇప్పుడు బ్యాంకు వ్యవస్థలో ఎలక్ట్రానిక్ రూపంలో నమోదు చేస్తారు.

**ఇది ఎలా జరుగుతుంది?**

1.మీరు బీసీలో బయోమెట్రిక్ ఆధారిత ప్రామాణీకరణ ద్వారా వెళ్ళవలసి ఉంటుంది.

2. ఎలక్ట్రానిక్ మోడ్ అందుబాటులో లేకపోతే, మీరు భౌతిక రూపంలో స్వీయ-ప్రకటన ఇవ్వవచ్చు.

3. బీసీ ఈ డిక్లరేషన్, అవసరమైన పత్రాలను వీలైనంత త్వరగా బ్యాంకు శాఖకు పంపాలి. డిక్లరేషన్ లేదా పత్రాలను సమర్పించినందుకు బీసీ మీకు రసీదు ఇస్తుంది.

4. బ్యాంక్ మీ కేవైసీ రికార్డులను అప్‌డేట్ చేస్తుంది. రికార్డులు అప్‌డేట్ అయ్యాయని మీకు తెలియజేస్తుంది.

5. కేవైసీ అప్‌డేషన్ మొత్తం బాధ్యత బ్యాంకింగ్ కరస్పాండెంట్లు పై కాదని.. బ్యాంకుపై ఉంటుందని గమనించడం ముఖ్యం.

కేవైసీ అప్‌డేట్ కోసం మీకు ముందుగానే సమాచారం:

అప్‌డేట్ కోసం కనీసం మూడుసార్లు ముందుగానే కస్టమర్లకు తెలియజేయాలని బ్యాంకులను కఠినంగా ఆదేశించింది. ఇందులో, ఒకసారి లేఖ ద్వారా సమాచారం ఇవ్వడం తప్పనిసరి.

**ప్రక్రియ ఎలా ఉంటుంది?**

1. అప్‌డేట్ గడువు తేదీకి ముందు బ్యాంకు కనీసం మూడుసార్లు కస్టమర్లకు గుర్తు చేయాల్సి ఉంటుంది. ఈ సమాచారాన్ని ఇమెయిల్, లేదా అందుబాటులో ఉన్న ఇతర పద్ధతుల ద్వారా ఇవ్వవచ్చు. కానీ ఒక లేఖను ఒకసారి పంపాలి.

2. గడువు తేదీ తర్వాత కూడా కేవైసీ అప్‌డేట్ చేయకపోతే బ్యాంక్ కనీసం మూడుసార్లు రిమైండర్ పంపవలసి ఉంటుంది. అందులో మరోసారి లేఖ కూడా ఉంటుంది.

3. ఈ లేఖలలో ని ఎలా అప్‌డేట్ చేయాలి? సహాయం కోసం ఎలా సంప్రదించాలి? అప్‌డేట్ చేయకపోతే తలెత్తే సమస్యల గురించి సులభమైన సమాచారం ఉంటుంది.

4. బ్యాంకులు ఈ సమాచారం, రిమైండర్‌ల రికార్డును తమ వ్యవస్థలో ఉంచుకోవాలి. తద్వారా అది ఆడిట్ సమయంలో చూపిస్తారు.

**జనవరి 1, 2026 నాటికి అమలు**


**ఈ నిబంధన ఎందుకు?**

చాలా మంది ప్రజలు ని సకాలంలో అప్‌డేట్ చేయలేకపోతున్నందున ఈ చర్య తీసుకుంది. దీని కారణంగా వారి బ్యాంకింగ్ సేవలు అంతరాయం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ఎలక్ట్రానిక్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ స్కాలర్‌షిప్, ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన కింద తెరిచిన ఖాతాలలో కేవైసీ అప్‌డేట్‌లు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. దీని కారణంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడంలో ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఖాతాలలో కేవైసీ అప్‌డేట్‌లు భారీ సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయని గమనించినట్లు ఆర్బీఐ తెలిపింది. అందుకే ఆర్బీఐ బ్యాంకులు, ముఖ్యంగా గ్రామీణ, సెమీ-అర్బన్ శాఖలలో కేవైసీ అప్‌డేట్‌ల కోసం శిబిరాలను నిర్వహించాలని, ప్రత్యేక ప్రచారాలను నిర్వహించాలని సూచించింది. అలాగే, అటువంటి ఖాతాలను సక్రియం చేయడంలో సానుభూతి వైఖరిని అవలంబించాలని బ్యాంకులను కోరింది.

### చేసేదీ కూలీ పని, ఉన్నది 40 గజాల ఇల్లు.. రూ.

# కోట్లు టాక్స్ కట్టాలంటూ ఐటీ నోటీసులు..!

ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాలోని చేనేత నగరం పిలు?వాకు చెందిన మొహల్లా రాణా పట్టి మహాదేవ్‌లో నివసిస్తున్న సుభాష్‌కు రూ.7 కోట్ల నోటీసు అందింది. సుభాష్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆదాయపు పన్ను శాఖ అతనికి ఈ నోటీసు పంపింది. నోటీసు వచ్చినప్పటి నుండి ఆ ప్రాంతంలో కలకలం రేపుతోంది. ఫిర్యాదు తర్వాత, అధికారులు ఈ విషయంపై తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాలోని చేనేత నగరం పిలు?వాకు చెందిన మొహల్లా రాణా పట్టి మహాదేవ్‌లో నివసిస్తున్న సుభాష్‌కు రూ.7 కోట్ల నోటీసు అందింది. సుభాష్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆదాయపు పన్ను శాఖ అతనికి ఈ నోటీసు పంపింది. నోటీసు వచ్చినప్పటి నుండి ఆ ప్రాంతంలో కలకలం రేపుతోంది. ఫిర్యాదు తర్వాత, అధికారులు ఈ విషయంపై తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయంలో అధికారుల నుండి న్యాయమైన దర్యాప్తు జరగాలని కార్మికుడు డిమాండ్ చేశాడు. హాపూర్‌లోని పిలు?వాలోని మొహల్లా రాణా పట్టి మహాదేవ్‌లో నివసించే సుభాష్ చాలా సంవత్సరాలుగా కూలీగా పనిచేస్తున్నాడు. అతను తన కుటుంబాన్ని కూలీపని చేసి, పోషించుకుంటున్నాడు. అయితే, ఫిబ్రవరి 2024లో ఆదాయపు పన్ను శాఖ నుండి సుభాష్ ఇంటికి నోటీసు వచ్చింది. కానీ సుభాష్ ఈ నోటీసును పట్టించుకోలేదు. ఇప్పుడు మరోసారి 10 నుండి 15 రోజుల క్రితం, అతనికి ఆదాయపు పన్ను శాఖ నుండి మరో నోటీసు పంపింది. ఇందులో రూ.7 కోట్ల లావాదేవీ జరిగిందని ప్రస్తావించింది. ఈ నోటీసు తర్వాత, కార్మికుడు సుభాష్ నిద్రపట్టలేదు. అతని కాళ్ళ కింద నుండి నేల జారిపోయినంత పనైంది. ఈ విషయం గురించి సుభాష్ ఇప్పుడు సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సుభాష్ ఆ ప్రాంతంలో 40 గజాల ఇంట్లో నివసిస్తున్నాడు. సమాచారం ప్రకారం, 2020-21 సంవత్సరంలో, దోహ్రానాలోని ఒక ఆసుపత్రి నుండి కి సంబంధించిన రెండు పెద్ద లావాదేవీల గురించి ఆదాయపు పన్ను శాఖకు సమాచారం అందింది. ఈ లావాదేవీలో సుభాష్ పేరు కూడా ప్రస్తావనకు వచ్చింది. సమాచారం ప్రకారం, సుభాష్ పేరుతో లలో లావాదేవీలు జరిగాయి. దాదాపు రూ. 3,27,40,680 తోపాటు రూ. 3,75,74,0850 లావాదేవీలు నమోదు అయినట్లు చెబుతున్నారు. లావాదేవీ ఆధారంగా, హాపూర్‌లోని ఆదాయపు పన్ను శాఖ అధికారి ఫిబ్రవరి 9, 2024న నోటీసు జారీ చేసి, ఫిబ్రవరిలో సుభాష్‌కు సమాధానం అడిగారు. కానీ సుభాష్ ఈ మొత్తం ప్రక్రియ గురించి పెద్దగా అవగాహన లేదు. అందుకే అతను నోటీసుకు సమాధానం ఇవ్వలేదు. నోటీసును పట్టించుకోలేదు. నోటీసుకు సమాధానం అందకపోవడంతో, శాఖ కఠినంగా వ్యవహరించడంతో, సుభాష్ అధికారులను సంప్రదించి న్యాయం కోసం వేడుకున్నాడు. ఈ మొత్తం విషయంలో న్యాయమైన దర్యాప్తు నిర్వహించాలని సుభాష్ అధికారులను వేడుకున్నాడు. ఈ విషయం వెలుగులోకి వచ్చిన తర్వాత, అధికారులు కూడా సీరియస్‌గా తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ మొత్తం కేసులో, సుభాష్ పత్రాల దుర్వినియోగం జరిగిందనే అనుమానం వ్యక్తమవుతోంది. ఇప్పుడు దర్యాప్తు తర్వాతే సుభాష్ కు రూ.7 కోట్ల లావాదేవీకి మధ్య సంబంధం ఏమిటో స్పష్టమవుతుంది.



# డ్రై ఫ్రూట్స్ ధరలు భారీగా పెరగనున్నాయా..? అసలు కారణం ఇదే




దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తుంది. ముఖ్యంగా డ్రైఫ్రూట్స్ విషయంలో భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో డ్రై ఫ్రూట్స్, గింజల ధరలు మరింత పెరగవచ్చు. పాకిస్తాన్ ద్వారా దిగుమతులపై నిషేధం విధించనుంది. ఆఫ్ఘనిస్తాన్-ఇరాన్ నుండి సరఫరా అంతరాయం కారణంగా.. ఇరాన్ యుద్ధ ప్రభావరం మరింతగా ఉండనుంది. ఇజ్రాయెల్ ఇరాన్‌పై వైమానిక దాడి చేసింది. దీనికి ప్రతిస్పందనగా ఇరాన్ ఇజ్రాయెల్ వైపు 150 కి పైగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తుంది. ముఖ్యంగా డ్రైఫ్రూట్స్ విషయంలో భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో డ్రై ఫ్రూట్స్, గింజల ధరలు మరింత పెరగవచ్చు. పాకిస్తాన్ ద్వారా దిగుమతులపై నిషేధం విధించనుంది. ఆఫ్ఘనిస్తాన్-ఇరాన్ నుండి సరఫరా అంతరాయం కారణంగా ఈ ఉత్పత్తుల ధరలు ఇప్పటికే 15 శాతం నుండి 100 శాతానికి పెరిగాయి. ఇప్పుడు ఈ వివాదం కారణంగా వ్యాపారులు మరింత సంక్షోభాన్ని ఎదుర్కోవలసి రావచ్చు. భారతదేశంలో డ్రై ఫ్రూట్స్‌ను ఎక్కువగా దిగుమతి చేసుకునే దేశాలు ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్. ఈ దేశాల నుండి వచ్చే పిస్తా, ఖర్జూరం, ఎండుద్రాక్షలకు ప్రతి సంవత్సరం డిమాండ్ చాలా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా రంజాన్, ఇతర పండుగల సమయంలో వాటి డిమాండ్ గరిష్టంగా ఉంటుంది.

**పిస్తాపప్పులు, ఖర్జూరాలు, ఎండుద్రాక్షలు దిగుమతి:** ఇరాన్ ద్వారా ఆఫ్ఘన్ మూలానికి చెందిన డ్రై ఫ్రూట్స్ దిగుమతిపై విధించే సుంకంపై స్పష్టత ఇవ్వాలని వ్యాపారులు ఇటీవల కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కానీ ఇప్పుడు ఇరాన్ -ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత పరిశ్రమకు కొత్త సవాలును తెచ్చిపెట్టింది. ప్రపంచంలోనే అతిపెద్ద డ్రై ఫ్రూట్స్ ఉత్పత్తి చేసే దేశాలలో ఇరాన్ ఒకటి. దీనితో పాటు ఇరాన్ పిస్తాపప్పు ఉత్పత్తి చేసే దేశం. దీనిని భారతదేశం కూడా పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటుంది. అలాగే మజాఫతి, పియారోమ్ వంటి ఇరానియన్ ఖర్జూర రకాలు భారతదేశంలో చాలా ప్రసిద్ధి చెందాయి. ప్రతి సంవత్సరం దాదాపు 2,700 టన్నుల ఇరానియన్ ఖర్జూరాలు భారతదేశానికి దిగుమతి అవుతాయి. ఇరానియన్ ఎండుద్రాక్షలు, ముఖ్యంగా కాశ్మీరీ రకానికి చెందిన బంగారు, ఆకుపచ్చ ఎండుద్రాక్షలు భారతీయ వినియోగదారులలో బాగా ప్రాచుర్యం పొందాయి. 2023 సంవత్సరంలో దాదాపు 1,000 టన్నుల ఎండుద్రాక్షలు ఇరాన్ నుండి దిగుమతి అయ్యాయి.ట్రేడ్ ఎకానమీ వెబ్‌సైట్ ప్రకారం.. భారతదేశం ప్రతి సంవత్సరం దాదాపు %వి%1.47 బిలియన్ల విలువైన డ్రై ఫ్రూట్స్, గింజలను దిగుమతి చేసుకుంటుంది. ఇరాన్, అమెరికా, ఆస్ట్రేలియా దీనికి ప్రధాన ఎగుమతిదారులు. భారతదేశం ఎక్కువగా దిగుమతి చేసుకునే ఉత్పత్తులలో పిస్తాపప్పులు, ఖర్జూరాలు, ఎండుద్రాక్ష, బాదం. వాల్‌నట్‌లు ఉన్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ వివాదం ఇరాన్ నుండి సరఫరా నెట్‌వర్క్‌ను ప్రభావితం చేయవచ్చు. ఇది భారతదేశంలో ఈ వస్తువుల లభ్యతను తగ్గించవచ్చు. ధరలు మరింత పెరగవచ్చు.

### ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం యూజర్లకు

# గుడ్‌న్యూస్.. తగ్గనున్న టైమింగ్..




డిజిటల్ చెల్లింపుల రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన యూపీఐ, భారతదేశంలో దైనందిన జీవితంలో ఒక భాగంగా మారింది. నగదు రహిత లావాదేవీలను సులభతరం చేస్తూ, కోట్లాది మంది ప్రజల ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేసింది. ఇప్పుడు యూపీఐ వినియోగదారులకు మరో శుభవార్త. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకున్న తాజా నిర్ణయంతో, జూన్ 16 నుంచి యూపీఐ లావాదేవీలు మరింత వేగంగా, సమర్థవంతంగా జరగనున్నాయి. ఈ మార్పులు ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి ప్రముఖ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా లావాదేవీలు జరిపే వారికి ఎలాంటి ప్రయోజనాలు కల్పిస్తాయి, ఎన్‌పీసీఐ నిర్దేశించిన ఈ మార్పుల వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం. దేశంలో డిజిటల్ చెల్లింపుల విప్లవానికి నాంది పలికిన యూపీఐ లావాదేవీలు ఇకపై మరింత వేగంగా జరగనున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) తీసుకున్న కీలక నిర్ణయంతో జూన్ 16 నుంచి ఈ మార్పులు అమలులోకి వస్తాయి. వినియోగదారులకు మెరుగైన అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఎన్‌పీసీఐ ఈ చర్యలు చేపట్టింది. యూపీఐ సేవలకు సంబంధించిన వివిధ ఏపీఐల ప్రతిస్పందన సమయాన్ని ఎన్‌పీసీఐ తగ్గించింది. నగదు రహిత లావాదేవీలతో భారతీయుల దైనందిన జీవితాన్ని యూపీఐ సులభతరం చేసింది. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎన్‌పీసీఐ నిరంతరం కొత్త నిబంధనలు జారీ చేస్తూ ఉంటుంది. తాజా ఆదేశాల మేరకు జూన్ 16 కల్లా తమ వ్యవస్థలలో అవసరమైన మార్పులు చేసుకోవాలని ఎన్‌పీసీఐ తన సభ్యులను ఆదేశించింది. ఎన్‌పీసీఐ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం, తరచుగా ఉపయోగించే యూపీఐ ఏపీఐలు లావాదేవీ స్థితిని తనిఖీ చేయటం, లావాదేవీ రద్దు (ట్రాన్సాక్షన్ రివర్సల్) వంటి వాటికి గతంలో ఉన్న 30 సెకన్ల ప్రతిస్పందన సమయాన్ని 10 సెకన్లకు తగ్గించారు. అడ్రస్ ధ్రువీకరణ (పే, కలెక్ట్) యూపీఐ ఏపీఐకి సంబంధించిన ప్రతిస్పందన సమయాన్ని కూడా 15 సెకన్ల నుంచి 10 సెకన్లకు కుదించారు. ఈ మార్పులు రెమిటర్ బ్యాంకులు, లబ్ధిదారుల బ్యాంకులు, ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లకు (పీఎస్పీలు) లాభం చేకూర్చుతాయి. వేగవంతమైన ప్రతిస్పందన సమయాలతో, యూపీఐ వినియోగదారులు సులభంగా లావాదేవీలు పూర్తి చేయవచ్చు. ఫెయిలైన లావాదేవీలను రద్దు చేయటం, చెల్లింపుల స్థితిని తనిఖీ చేయటం వంటివి ఇప్పుడు కేవలం 10 సెకన్లలో పూర్తవుతాయి, ఇది గతంలో ఉన్న 30 సెకన్లతో పోలిస్తే గణనీయమైన మెరుగుదల. “పైన పేర్కొన్న సవరణలు వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచటానికి ఉద్దేశించినవి. సవరించిన సమయాల్లో ప్రతిస్పందనలు జరిగేలా సభ్యులు తమ వ్యవస్థలలో అవసరమైన మార్పులు చేసుకోవాలి. భాగస్వామి చివరన ఏమైనా ఆధారపడటం ఉంటే, వర్తకుల స్థాయిలో ఏమైనా మార్పులు చేయాల్సి వస్తే, వాటిని కూడా తదనుగుణంగా చూసుకోవాలి” అని ఎన్‌పీసీఐ తన సర్క్యులర్‌లో పేర్కొంది.

### మీ కారు ఏసీ కూలింగ్ తగ్గుతోందా?


# ఈ పొరపాట్లు కావచ్చు.. ఇలా చేయండి



మీ కూలింగ్ వ్యవస్థ జీవితాన్ని పొడిగిస్తాయి. ఈ సాధారణ అలవాట్లను చేర్చడం ద్వారా మీరు మీ కారు ఏసీ మరింత సమర్థవంతంగా నడుస్తుందని నిర్ధారించుకోవచ్చు. ఇంధన ఖర్చులు, నిర్వహణను ఆదా చేస్తూ మిమ్మల్ని సౌకర్యవంతంగా ఉంచుకోవచ్చు. కారులో.. ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ బాగా పనిచేసే కారు ఎయిర్ కండిషనర్ విలాసవంతమైనదిగా, అవసరమైనదిగా మారుతుంది. అయితే, చాలా మంది డ్రైవర్లు తెలియకుండానే తమ %ూజ% సామర్థ్యాన్ని తగ్గిస్తారు. దీనివల్ల ఇంధన వినియోగం పెరుగుతుంది. అలాగే తగినంత కూలింగ్ ఉండదు. కొన్ని సాధారణ పద్ధతులు దాని సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయి. ఇంధనాన్ని ఆదా చేస్తాయి. మీ కూలింగ్ వ్యవస్థ జీవితాన్ని పొడిగిస్తాయి. ఈ సాధారణ అలవాట్లను చేర్చడం ద్వారా మీరు మీ కారు ఏసీ మరింత సమర్థవంతంగా నడుస్తుందని నిర్ధారించుకోవచ్చు. ఇంధన ఖర్చులు, నిర్వహణను ఆదా చేస్తూ మిమ్మల్ని సౌకర్యవంతంగా ఉంచుకోవచ్చు. కారులో చల్లగా ఉండటానికి మీకు సహాయపడే సాధారణ చిట్కాల గురించి తెలుసుకుందాం. వేసవిలో మంచి ఎయిర్ కండిషనర్ లేకుండా కారులో ప్రయాణించడం కష్టంగా అనిపిస్తుంది. సంవత్సరంలో ఈ సమయంలో ఏసీ మిమ్మల్ని చల్లగా ఉంచడానికి మాత్రమే కాకుండా వేడి సంబంధిత అనారోగ్యాలను నివారించడానికి కూడా చాలా అవసరం. మీకు సహాయం చేయడానికి మీ కారు సామర్థ్యాన్ని పెంచడంలో మీకు సహాయపడే 5 చిట్కాల గురించి తెలుసుకుందాం. కారును నీడలో పార్క్ చేయండి: ఎప్పుడు కూడా కారును నీడలో పార్క్ చేయడం మంచిది. కానీ చెట్టు కింద, నీడతో కప్పి ఉండే ప్రదేశంలో పార్కింగ్ చేయడం వల్ల చాలా తేడా ఉంటుంది. ప్రత్యక్ష సూర్యకాంతిలో పార్క్ చేసిన కారు అంతర్గత ఉష్ణోగ్రతలు బయటి గాలి కంటే చాలా ఎక్కువగా ఉంటాయి. దీని వలన మీ ఏసీ కూల్ కావడానికి సమయం పడుతుంది. ప్రారంభించే ముందు వేడి గాలిని బయటకు పంపండి: మీరు ఆన్ చేసే ముందు మీ కారును వెంటిలేట్ చేయాలి. కారు స్టార్ట్ చేసే ముందు కారు విండోను కొద్దిసేపు తెరిచి ఉంచాలి. ఇలా చేయడం వల్ల మీ కారు ఉష్ణోగ్రత తగ్గుతుంది. దీనివల్ల వేగంగా కూలింగ్ అవుతుంది. ప్రత్యక్ష సూర్యకాంతికి దూరంగా కారును పార్కింగ్ చేయడం: కారును చల్లగా ఉంచడం వల్ల మెరుగ్గా పని చేస్తుంది. మీ కారును ప్రత్యక్ష సూర్యకాంతి నుండి లేదా నీడలో దూరంగా ఉంచడం వల్ల వేడెక్కడం నివారించబడుతుంది. ఏసీ బాగా చల్లబరచడం సులభం అవుతుంది.

ఏసీ కండెన్సర్ శుభ్రంగా ఉంచుకోండి: కారు ఏసీ కండెన్సర్ ప్రయాణిస్తున్న గాలి ప్రవాహంలోకి అదనపు వేడిని విడుదల చేయడం ద్వారా రిఫ్రిజెరాంట్‌ను చల్లబరుస్తుంది. గాలి ప్రవాహ మార్గం ధూళి, శిధిలాలతో మూసుకుపోతుంది. ఫలితంగా కూలింగ్ సామర్థ్యం తగ్గుతుంది. మీ కారు ఏసీ కండెన్సర్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవడం చాలా ముఖ్యం. రీసర్క్యులేషన్ మోడ్‌ను ఆన్ చేయండి: కారు ఏసీని కాసేపు ఆన్ చేసిన తర్వాత చల్లని గాలి వచ్చినప్పుడు మీరు రీసర్క్యులేషన్ మోడ్‌ను ఆన్ చేయాలి. రీసర్క్యులేషన్ మోడ్ బయటి గాలిని తీసుకోకుండా, కారు క్యాబిన్‌లో అందుబాటులో ఉన్న గాలిని ఉపయోగించుకునేలా చేస్తుంది. ఈ మోడ్ ఏసీ చాలా కష్టపడకుండా కారును త్వరగా చల్లబరచడానికి సహాయపడుతుంది. మీ కారు ఏసీని క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయించుకోండి: మెరుగైన శీతలీకరణ కోసం మీ కారు ఏసీని సకాలంలో సర్వీసింగ్ చేయించుకోవడం ముఖ్యం. ఇది ఏసీ ఉత్తమ స్థితిలో ఉందని, సరైన కూలింగ్‌ను అందిస్తుందని నిర్ధారిస్తుంది. ఏసీలు ఏడాది పొడవునా ఉపయోగంలో ఉండవు. ఎందుకంటే వర్షాకాలం, చలికాలంలో ఏసీ వాడకం తక్కువగా ఉంటుంది. ఎక్కువగా ఉపయోగించుకునేది కేవలం సమ్మర్‌లోనే. ఉపయోగంలో లేనప్పుడు దుమ్ము లేదా ధూళి పేరుకుపోవచ్చు. మీ ఏసీని సర్వీసింగ్ చేయించుకోవడం వల్ల దాని సామర్థ్యం పెరుగుతుంది. సన్‌షేడ్ ఉపయోగించండి: బయట పార్కింగ్ చేసేటప్పుడు మీ విండ్‌షీల్డ్‌లో రిఫ్లెక్టివ్ సన్‌షేడ్ ఉండటం వల్ల అంతర్గత ఉష్ణోగ్రత పెరుగుదల గణనీయంగా తగ్గుతుంది. ఇది మీ ఏసీ నుండి అవసరమైన కూలింగ్ అందిస్తుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ కూలింగ్ అవుతుంది. ఇంజిన్ ఆఫ్ చేసే ముందు ఏసీ ఆఫ్ చేయండి: మీరు మీ గమ్యస్థానానికి చేరుకోవడానికి కొన్ని నిమిషాల ముందు మీ ఏసీని ఆపివేయడం లేదా ఇంజిన్‌ను ఆపివేయడం మంచి అలవాటు. ఇది సిస్టమ్ ఎండిపోయేలా చేస్తుంది. వెంట్లలో బూజు పెరుగుదలను నివారిస్తుంది. ఇది చెడు వాసనలకు దారితీస్తుంది. కాలక్రమేణా సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.

# క్రూడ్ భగ్గు




అంతర్జాతీయ కమోడిటీ మార్కెట్లో ముడిచమురు ధరలు ఒక్క రోజులో భారీగా పెరిగాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర ఒక దశలో 78.50 డాలర్లకు ఎగబాకినప్పటికీ.. మళ్లీ కాస్త తగ్గి 74.80 డాలర్ల వద్ద స్థిరపడింది. ముడిచమురు ఎగుమతి దేశాల్లో ఒకటైన ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు జరపడం ఇందుకు ప్రధాన కారణం. ఇజ్రాయెల్ దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ ఇప్పటికే హెచ్చరించింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగితే బ్రెంట్ క్రూడాయిల్ రేటు 80 డాలర్లు దాటేయవచ్చని కమోడిటీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్ అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడి చేసిన ఇజ్రాయెల్.. ఆ దేశ చమురు కేంద్రాలను మాత్రం తాకలేదు. ప్రస్తుతం ఇరాన్ 21 లక్షల బ్యారెళ్ల ముడిచమురును ఎగుమతి చేస్తోంది. భవిష్యత్‌లో ఇజ్రాయెల్ ఇరాన్ చమురు సరఫరాకు భంగం కలిగించినా, ఇరాన్ స్ట్రెయిట్ ఆఫ్ హార్మజ్ నుంచి ఆయిల్ సరఫరాను అడ్డుకున్నా ధరలు మళ్లీ 100 డాలర్ల దిశగా దూసుకెళ్లవచ్చన్న ఆందోళనలూ వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ క్రూడ్ సరఫరాలో 20 శాతం ఈ సముద్ర మార్గం ద్వారానే జరుగుతుండడమే ఇందుకు కారణం ముడిచమురు ధరల పెరుగుదలతో ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ వంటి దేశీయ ఇంధన విక్రయ కంపెనీలపై తీవ్ర ప్రభావం పడనుంది. క్రూడ్ ధర ఒక డాలర్ పెరిగితే, మన ఇంధన కంపెనీల లాభానికి రూ.200-300 కోట్ల వర కు గండి పడుతుందని అంచనా. పెయింట్ల కంపెనీల తయారీ వ్యయాల్లో సగం వాటా ముడిచమురుదే. పెయింట్ల తయారీదారుల్లో ఇండిగో పెయింట్స్ 2.63 శాతం, బెర్జర్ పెయింట్స్ 0.59 శాతం, ఏషియన్ పెయింట్స్ 0.14 శాతం నష్టపోయాయి. టైర్ల తయారీదారుల్లో సియట్, అపోలో టైర్స్ ఒక శాతానికి పైగా నష్టపోయాయి.

**సామాన్యుడిపై ప్రభావమెంత..?**

ముడిచమురు ధర 80 డాలర్లు దాటి మరింత ఎగబాకితే దేశీయంగా ఇంధన కంపెనీలు పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచాల్సి రావచ్చు. దాంతో వాహనదారులపై భారం పెరగడంతో పాటు సరుకు రవాణా వ్యయం పెరుగుతుంది. ముడిచమురు ధరల పెరుగుదల కారణంగా దిగుమతుల వ్యయం పెరిగితే కరెంట్ ఖాతా లోటును నిర్దేశిత లక్ష్యం మేరకు కట్టడి చేయడం సాధ్యపడదు.

అఖండ భూమి

సోమవారం 04- 05 - 2026

# ‘దురంధర్’ తర్వాత ఆర్జీవీ బూస్ట్ ఇచ్చిన మూవీ



మరాఠీ చిత్ర పరిశ్రమలో చారిత్రక కథాంశాలకు ఎప్పుడూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. తాజాగా నటుడు రితేష్ దేశ్‌ముఖ్ స్వీయ దర్శకత్వంలో నటించిన -రాజా శివాజీ- చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. థియేటర్ల వద్ద కనిపిస్తున్న భారీ రద్దీ, ప్రేక్షకుల్లో పెరుగుతున్న ఉత్కంఠను చూసి ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ) సోషల్ మీడియా వేదికగా స్పందించారు. గతంలో -దురంధర్ 2- వంటి చిత్రాలకు తనదైన శైలిలో బూస్ట్ ఇచ్చిన వర్మ ఇప్పుడు -రాజా శివాజీ- ఘనవిజయం సాధిస్తుండటంపై హర్షం వ్యక్తం చేస్తూ రితేష్ దేశ్‌ముఖ్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. ~ాశ్రీంశీ =ముం - కొరటాల తన మిస్టేక్ ను తెలుసుకున్నారా? వర్మ తన సోషల్ మీడియా పోస్ట్‌లో జెనీలియాకు అభినందనలు తెలియజేస్తూ -రాజా శివాజీ- బాక్సాఫీస్ వద్ద పాత రికార్డులను తిరగరాస్తోందని పేర్కొన్నారు. డైరెక్టర్‌గా - యాక్టర్‌గా రితేష్ థియేటర్లలో విధ్వంసం సృష్టిస్తున్నాడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ మళ్ళీ జన్మించారా అన్నంతగా రితేష్ తన పాత్రలో ఒదిగిపోయాడు! అంటూ ఆర్జీవీ ట్వీట్ చేయడం విశేషం. దర్శకుడిగా రితేష్ ప్రతిభను, నటుడిగా ఆయన కనబరిచిన పరిణతిని వర్మ ప్రత్యేకంగా కొనియాడారు. బాక్సాఫీస్ లెక్కల విషయానికి వస్తే... మే 1న విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే తన సత్తా చాటుకుంది. మొత్తం 6,192 షోలతో దేశవ్యాప్తంగా దాదాపు రూ. 11.35 కోట్ల నెట్ వసూళ్లను సాధించింది. గ్రాస్ వసూళ్ల పరంగా చూస్తే ఇండియాలో రూ. 13.51 కోట్లతో ఈ చిత్రం ఘనమైన ఆరంభాన్ని అందుకుంది. చారిత్రక నేపథ్యంలో వచ్చే సినిమాలకు సరైన కంటెంట్ తోడైతే ప్రేక్షకులు ఎలా బ్రహ్మరథం పడతారో ఈ చిత్ర ఓపెనింగ్స్ నిరూపించాయి. ఈ సినిమాకు ప్రధానంగా మరాఠీ వెర్షన్ నుండి అద్భుతమైన మద్దతు లభించింది. ప్రాంతీయ భాషలో సుమారు రూ. 8.00 కోట్లు వసూలు చేయడంతో పాటు... 68 శాతం ఆక్యుపెన్సీని నమోదు చేసి రికార్డు సృష్టించింది. అదే సమయంలో హిందీ వెర్షన్ రూ. 3.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. హిందీలో ఆక్యుపెన్సీ కొంత తక్కువగా (16 శాతం) ఉన్నా.. సినిమాకు వస్తున్న మౌత్ టాక్ కారణంగా రానున్న రోజుల్లో అక్కడ కూడా వసూళ్లు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. విమర్శకుల నుండి ఈ సినిమాపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనా సాధారణ ప్రేక్షకులు మాత్రం రితేష్ దేశ్‌ముఖ్ నటనకు ఫిదా అవుతున్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి ధీరోదాత్తమైన పాత్రను పోషించడంలో రితేష్ చూపిన తెగింపు .. ఆయన దర్శకత్వ ప్రతిభ ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తోంది. మిశ్రమ స్పందనలు ఉన్నా.. బాక్సాఫీస్ వద్ద ఈ రేంజ్ లో వసూళ్లు రావడం రితేష్ దేశ్‌ముఖ్ సాధించిన అరుదైన విజయంగా చెప్పవచ్చు. అన్ని సినిమాలకు వచ్చినట్టే మిశ్రమ స్పందనలు వచ్చినా రాజా శివాజీ ఓపెనింగ్ వసూళ్లను ఇవేవీ ఆపలేకపోయాయంటే సినిమాలో విజువల్ గ్రాండియారిటీ.. స్టోరి నెరేషన్.. నటీనటుల ప్రదర్శన వర్కవుట్ అయ్యాయనే భావించాలి. తన భర్తతో కలిసి స్వయంగా ఈ సినిమాని నిర్మించిన జెనీలియా భావోద్వేగ ప్రచారం కూడా ఈ సినిమాకి ప్లస్ అయిందని భావించాలి.



# తిరుపతి కుర్రాడైతే ఇంకా బాగుంటుందేమో!



అతిలోక సుందరి శ్రీదేవి తనయ, బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ తన మనసులోని ఓ ఆసక్తికర కోరికను బయటపెట్టింది. వివాహం తర్వాత తాను తిరుపతిలో సెటిల్ అవ్వాలని అనుకుంటున్నట్లు వెల్లడించింది. తిరుపతి అందాలను...శ్రీవారిపై తనకున్న భక్తిని చాటి చెబుతూనే పెళ్లి తర్వాత ముంబై వీడితే బాగుంటుందని అభిప్రాయపడింది. మామ్ శ్రీదేవికి తిరుమల వేంకటేశ్వర స్వామికి అమితమైన భక్తురాలు. ఏడాదిలో మూడు నాలుగుసార్లు అయినా కుటుంబంతో శ్రీవారిని దర్శించుకునేవారు. ఇప్పుడా పద్ధతిని జాన్వీకపూర్ వారసత్వంగా ముందుకు తీసుకెళ్తుంది. సోదరి ఖుషీ కపూర్, డాడ్ బోనీకపూర్ లతో కలిసి తిరుపతి కి విచ్చేస్తుంది. ఈనేపథ్యంలోనేతన జీవితంలో అత్యంత కీలకమైన ఘట్టం తర్వాత ఆధ్యాత్మిక నగరిలో ప్రశాంతంగా గడపాలని అమ్మడు ఆశిస్తోంది. జాన్వీ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవ్వడంతో? అభిమానులు మరో అడుగు ముందుకేసి సరికొత్త చర్చకు తెరలేపారు. జాన్వీకి తిరుపతికి చెందిన కుర్రాడే భర్తగా దొరికితే ఆమె కోరిక మరింత సులువుగా నెరవేరుతుందనే కామెంట్లు చేస్తునారు. అత్తగారి ఊరు తిరుపతి అయితే ఆమెకు ఆ నగరంతో ఉన్న అనుబంధం మరింత బలపడుతుందని శ్రీవారి సేవలో తరించే భాగ్యం నిరంతరం దక్కుతుందని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ముంబై బినిజెస్ మ్యాన్...ఓ పెద్ద నటుడు కంటే? జాన్వీ స్థానికంగా ఉండే తిరుపతి వాసిని పెళ్లి చేసుకుంటే? మరింత బాగుంటుందంటూ కామెంట్లు పెడుతున్నారు. మరి ఈ కామెంట్లపై జాన్వీ ఎలా స్పందిస్తుందో చూద్దాం. శ్రీదేవి కుటుంబానికి తిరుమలతో దశాబ్దాల అనుబంధం ఉంది. ఏ చిన్న సందర్భం వచ్చినా ఆ కుటుంబం తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీ. జాన్వీ కపూర్ కూడా ప్రతి తన పుట్టినరోజున లేదా సినిమా ప్రారంభోత్సవాల సమయంలో సాంప్రదాయబద్ధంగా పట్టుచీర కట్టుకుని కొండపైకి కాలినడకన వెళ్తుంది. తిరుపతిపై ఆమెకున్న మమకారం కేవలం భక్తి మాత్రమే కాదు. తన తల్లి జ్ఞాపకాలతో ముడిపడి ఉన్న ఒక భావోద్వేగం. తిరుపతిపై జాన్వీ కపూర్ కున్న ప్రత్యేక అభిమానం తెలుగు ప్రజలకు మరింత దగ్గర చేస్తోంది. స్టార్ హీరోయిన్ అయి ఉండి కూడా గ్లామర్ ప్రపంచానికి దూరంగా ఆధ్యాత్మిక వాతావరణంలో స్థిరపడాలనుకోవడం విశేషం. భవిష్యత్తులో నిజంగానే తిరుపతి కుర్రాడు ఆమెకు భర్తగా దొరికి తిరుపతి కోడలిగా మారితే పెద్ద సంచలనమే అవుతుంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ కెరీర్ పరంగా ఎంతో బిజీగా ఉంది. తెలుగులో రామ్ చరణ్ - బుచ్చిబాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న -పెద్ది- సినిమాలోనూ హీరోయిన్‌గా నటిస్తోంది. బాలీవుడ్ లో కూడా వరుస సినిమాలతో బిజీగా ఉంది. అయితే ఫోకస్ అంతా మాత్రం టాలీవుడ్ పైనే ఉంది. తెలుగు సినిమా పాన్ ఇండియాలో సత్తా చాటుతోన్న తరుణంలో ఇక్కడే చక్రం తిప్పాలని చూస్తోంది.

# నాగబాబు ప్రధాన పాత్రలో సరికొత్త సిరీస్.. ఓటీటీలో స్ట్రీమింగ్.. ఎప్పటి నుంచంటే..

చాలా కాలం తర్వాత నాగబాబు ప్రధాన పాత్రలో నటిస్తున్న సిరీస్ మేము ‘కాప్’లం. తాజాగా పోలీస్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన యాక్షన్ డ్రామా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సిరీస్ త్వరలోనే ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5లో స్ట్రీమింగ్ కానుంది. పేరులోనే ఉన్నట్లుగా ఇది పోలీసుల జీవితాల చుట్టూ తిరిగే కథ. కేవలం నేరస్తులను పట్టుకోవడం మాత్రమే కాకుండా, ఖాకీ యూనిఫామ్ వెనుక ఉండే మనుషుల భావోద్వేగాలు, వారు ఎదుర్కొనే వత్తిడి, వృత్తిపరమైన సవాళ్లు చూపించనున్నారు. వైవిధ్యమైన కంటెంట్‌తో ప్రేక్షకులకు కావాల్సిన ఎంటర్‌టైన్మెంట్‌ను అందిస్తోన్న టాప్ ఓటీటీ ఫ్లాట్‌ఫామ్ జీ5 ఇప్పుడు మరో కొత్త సిరీస్ స్ట్రీమింగ్ డేట్‌ను అనౌన్స్ చేసింది. అదే “మేము ‘కాప్’లం”. కామెడీ, మిస్టరీ కలయికగా రూపొందిన ఈ సిరీస్ అందరినీ మెప్పించే కథాంశంతో రూపొందుతోంది. గ్రామీణ నేపథ్యంలో, అక్కడి రోజువారీ జీవితం, స్థానిక రాజకీయాలు, ఊహించని గందరగోళం..ఇలా అన్నీ కలగలిపిన ఆసక్తికరమైన కథతో ఈ సిరీస్ తెరకెక్కుతోంది. తాజాగా సిరీస్ టైటిల్‌ను మేకర్స్ ఓ స్పెషల్ వీడియో ద్వారా రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. అందులో గెటప్ శ్రీను, జాఫర్ కనిపించారు. ఆ వీడియో అన్నీ ఫ్లాట్‌ఫామ్స్‌లో వైరల్‌గా మారి.. ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. రా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై బి.వి.ఎస్. రవి, కౌముది కె నేమాని నిర్మాతలుగా ప్రదీప్ మద్దాలి క్రియేటివ్‌తో కలిసి రూపొందుతున్న “మేము కాప్’లం” సిరీస్‌కు ‘వికటకవి’ డైరెక్టర్ ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సిరీస్‌కి శోభన్ చిట్టిప్రోలు కథను అందించారు. ఇందులో నాగబాబు కొణిదెల ప్రధాన పాత్రలో కనిపిస్తున్నారు. గెటప్ శ్రీను, రవితేజ నన్నిమాల కీలక పాత్రల్లో నటించారు. చక్కటి నటన, కామెడీ టైమింగ్‌తో వీరు ప్రేక్షకులను మెప్పించనున్నారు. గోదావరి జిల్లాల్లోని ఓ గ్రామంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో జరిగే కథ ఇది. అక్కడ ఒక విచిత్రమైన ఘటన జరగడంతో గ్రామంలో గందరగోళం ఏర్పడుతుంది. ఆ కేసును విచారించడానికి ఇద్దరు పోలీసుల ద్వయం రంగంలోకి దిగుతారు. వారికి ఇదే ఫస్ట్ బిగ్ కేస్ అవుతుంది. ఆ ఇద్దరూ ఎంతో కాన్ఫిడెంట్‌గానే ఉంటారు కానీ కాస్త టెన్షన్‌గా ఫీల్ అవుతుంటారు. అక్కడ వారికి దొరికే క్లూస్, ఆ తరువాత జరిగే పరిణామాలు అన్నీ కూడా వినోదాత్మకంగా మారుతాయి. ప్రతీ ఒక్కరిపై అనుమానం రావడంతో అంతా గందరగోళంగా మారుతుంది. చిన్న ఘటనతో అక్కడి వాతావరణం అంతా మారిపోతుంది. అవేంటనేవి తెలుసుకోవాలంటే మాత్రం సిరీస్ చూడాల్సిందే. లోకల్ ఫ్లేవర్‌తోబలమైన పాత్రల చుట్టూ తిరిగే కథనం, వ్యంగ్యమైన కనిపించే కథా పాత్రలతో “మేము కాప్’లం” తెలుగ్గు జుజు5 ఒరిజినల్స్‌లో మరోసారి ప్రేక్షకులను మెప్పించే వెబ్ సిరీస్‌గా కనిపించనుంది. మనం ఎప్పుడూ చూసే, మనల్ని ప్రతిబింబించే కథలను ఆధునిక మేళవింపుతో చూపించే జీ5 ప్రాజెక్ట్‌ల జాబితాలో ఇది ఒకటిగా మారనుంది. ఈ సందర్భంగా నాగబాబు కొణిదెల మాట్లాడుతూ ““పరువు’ తర్వాత జీ5లో నేను చేస్తోన్న సిరీస్ “మేము కాప్’లం”. కథా నేపథ్యం, పాత్రలు, ఆసక్తికరమైన కథనం వల్ల నాకు బాగా నచ్చింది. ఈ టీమ్‌తో పని చేయడం చాలా సంతృప్తికరంగా అనిపించింది. హాస్యాన్ని, అర్థవంతమైన స్థానిక కథలను బ్యాలెన్స్ చేసే ఈ సిరీస్‌లో భాగం కావటం నాకు సంతోషంగా ఉంది. త్వరలోనే ఈ సిరీస్ జీ5లో స్ట్రీమింగ్ కానుంది” అన్నారు.

# కమెడియనా? హీరోనా?.. సత్య ఒపీనియన్ ఏంటి?

అక్కడే ఉన్న నిర్మాత మాత్రం సత్యపై పూర్తి నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సత్య ఒక హీరో ఇమేజ్ ఉన్న కమెడియన్ అంటూ ఆయనకు మద్దతుగా నిలిచారు.

టాలీవుడ్ లో తనదైన కామెడీ స్టైల్ తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు సత్య గురించి మరోసారి ఆసక్తికరమైన చర్చ మొదలైంది. అసిస్టెంట్ డైరెక్టర్ గా కెరీర్ ను ప్రారంభించిన సత్య, నెమ్మదిగా కమెడియన్ గా ఎదిగి ఇప్పుడు స్టార్ కమెడియన్ గా మారారు. స్వామి రారా, ఛలో, మత్తు వదలరా, మత్తు వదలరా 2 వంటి సినిమాలు ఆయనకు మంచి క్రేజ్ ను తీసుకొచ్చాయి. తన స్పెషల్ డైలాగ్ డెలివరీ, ఎక్స్ప్రెషన్స్ తో ప్రేక్షకులను నవ్వించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ఇటీవల దర్శకుడు రితేష్ రానా తెరకెక్కించిన జెట్లీ సినిమాలో సత్య లీడ్ రోల్ లో నటించారు. ఇప్పటికే వివాహ భోజనంబు సినిమాతో హీరోగా ప్రయత్నించిన ఆయన, జెట్లీతో మరోసారి లీడ్ రోల్‌లో కనిపించారు. మే 1వ తేదీన థియేటర్స్ లో ఆ సినిమా రిలీజ్ అవ్వగా.. ఇప్పుడు పోస్ట్ ప్రమోషన్స్ లో భాగంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో సత్య చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రెస్ మీట్ లో ఓ మీడియా ప్రతినిధి సత్యను.. మిమ్మల్ని మీరు హీరోగా ఎందుకు అంగీకరించలేకపోతున్నారని ప్రశ్నించగా, ఆయన ఆసక్తికరంగా స్పందించారు. ‘నేను కామెడీ చేస్తూ హీరో కానీ.. సెపరేట్ గా హీరో ఏం కాదు’ అని స్పష్టంగా చెప్పారు. ఆ వ్యాఖ్యలతో సత్య తనను తాను హీరోగా కాకుండా కమెడియన్ గా చూడాలనే భావనను వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అదే సమయంలో జెట్లీ సినిమా ఒక ఎక్స్పెరిమెంటల్ ప్రాజెక్ట్ అని కూడా ఆయన వివరించారు. అక్కడే ఉన్న నిర్మాత మాత్రం సత్యపై పూర్తి నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సత్య ఒక హీరో ఇమేజ్ ఉన్న కమెడియన్ అంటూ ఆయనకు మద్దతుగా నిలిచారు. అంటే సత్యకు హీరోగా నిలబడే స్టామినా ఉందని నిర్మాత అభిప్రాయపడ్డారు. ఇక జెట్లీ సినిమాలో సత్య నటనకు మంచి స్పందన వస్తోంది. ఆ చిత్రంలో ఆయన వన్ మ్యాన్ షో చూపించారని సినీ ప్రియులు అభిప్రాయపడుతున్నారు. సినిమా మొత్తం కథ, స్క్రీన్ ప్లే కంటే సత్య పెర్ఫార్మెన్స్ నే మోసుకెళ్లిందని చెబుతున్నారు.



# మీమ్స్‌పై ఫరియా అబ్దుల్లా రియాక్షన్.. అస్సలు ఊహించరలేదు భయ్యా!

దీనిపై ఆమె స్పందిస్తూ.. “నిజం చెప్పాలంటే ఆ వీడియోలో నేను లేకపోయి ఉంటే, ఆ మీమ్స్ చూసి నేనే అందరికంటే ఎక్కువగా నవ్వుకునేదాన్ని.



టాలీవుడ్‌లో ‘చిట్టి’ అంటే తెలియని వారుండరు. తన పొడుగు కాళ్లతో, అమాయకపు చూపులతో ‘జాతిరత్నాలు’ సినిమాలో అందరినీ ఆకట్టుకున్న ఫరియా అబ్దుల్లా, ఇప్పుడు సోషల్ మీడియాలో మరోసారి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ అయ్యింది. సాధారణంగా సెలబ్రెటీలు తమపై వచ్చే ట్రోల్స్ లేదా మీమ్స్ చూసి ఫీలవుతుంటారు. కానీ మన హైదరాబాదీ భామ మాత్రం చాలా కూల్‌గా స్పందించింది. తనపై వస్తున్న మీమ్స్‌ను చూసి తానే నవ్వుకున్నానని చెబుతూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సక్సెస్ జోష్‌లో ఫరియా: రీసెంట్‌గా విడుదలైన ‘గాయపడ్డ సింహం’ మూవీతో ఫరియా అబ్దుల్లా మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను మెప్పించడమే కాకుండా, తరుణ్ భాస్కర్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. ప్రస్తుతం ఈ మూవీ థియేటర్లలో పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ సినిమా ప్రమోషన్ల కోసం ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఫరియా తన గురించి వస్తున్న మీమ్స్ ప్రస్తావన రాగానే ఎంతో సరదాగా స్పందించింది. ఆ వీడియో చూసి నాకే నవ్వొచ్చింది: సోషల్ మీడియాలో ఫరియా మాట్లాడిన కొన్ని పాత వీడియోలను కట్ చేసి మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు నెటిజన్లు. దీనిపై ఆమె స్పందిస్తూ.. “నిజం చెప్పాలంటే ఆ వీడియోలో నేను లేకపోయి ఉంటే, ఆ మీమ్స్ చూసి నేనే అందరికంటే ఎక్కువగా నవ్వుకునేదాన్ని. కానీ అక్కడ ఉన్నది నేనే కాబట్టి కొంచెం వింతగా అనిపించింది. నేను అలా మాట్లాడకుండా ఉండాల్సింది అనిపించింది” అంటూ నవ్వేసింది. తన తప్పును కూడా ఇంత సరదాగా ఒప్పుకోవడం ఫ్యాన్స్‌కు బాగా నచ్చింది. ఇకపై జాగ్రత్తగా ఉంటా: మీమ్స్ వల్ల వచ్చే పాపులారిటీని ఎంజాయ్ చేస్తూనే, ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఫరియా వెల్లడించింది. “ఇక మీదట నేను కెమెరా ముందు మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. లేదంటే ఇలాంటి వెరైటీ మీమ్స్ పుట్టుకొస్తూనే ఉంటాయి” అని చమత్కరించింది. సాధారణంగా హీరోయిన్లు ఇలాంటి విషయాల్లో సీరియస్ అవుతుంటారు, కానీ ఫరియా మాత్రం తనపై వచ్చిన జోకులను ఎంజాయ్ చేస్తూ స్పోర్టివ్ నెస్‌ను చాటుకుంది. ఫ్యాన్స్ ఫిదా ఫరియా ఇచ్చిన ఈ కూల్ రియాక్షన్‌కు నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. “నువ్వు చాలా గ్రేట్ చిట్టి”, “ఏమాత్రం ఇగో లేకుండా మాట్లాడావు” అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కేవలం నటనలోనే కాదు, రియల్ లైఫ్ లో కూడా ఫరియా చాలా సెన్సిబుల్ అని ఈ ఇంటర్వ్యూతో మరోసారి ప్రూవ్ అయ్యింది. తన హైట్ లాగే ఆమె ఆలోచనలు కూడా చాలా ఎత్తులో ఉన్నాయని ఫ్యాన్స్ మురిసిపోతున్నారు. మొత్తానికి ‘గాయపడ్డ సింహం’ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న ఫరియా అబ్దుల్లా, తన ఫన్నీ మాటలతో అందరినీ అలరిస్తోంది. సోషల్ మీడియా ట్రోల్స్‌ను కూడా పాజిటివ్‌గా తీసుకోవడం అనేది గొప్ప విషయం. రాబోయే రోజుల్లో మరిన్ని వైవిధ్యమైన పాత్రలతో ఈ హైదరాబాదీ చిన్నది తెలుగు ప్రేక్షకులను ఇంకా ఏ స్థాయిలో మెప్పిస్తుందో చూడాలి. ఆల్ ది బెస్ట్ చిట్టి!

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559